

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 19 అక్టోబర్ 2025 | 16 పేజీలు


### వైద్యాధికారులు పనితీరు

# మెరుగుపరుచుకోవాలి

## ప్రసవాల సంఖ్య పెంచాలి కలెక్టర్ పమేలా సత్పతి



2లో

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త: ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి, వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

### గతం కంటే సగమే...





2లో

### చివరి రోజు భారీగా

# దరఖాస్తులు

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు శనివారంతో గడువు ముగిసింది. దరఖాస్తు ఫీజు పెంచడంతో వ్యాపారులు దరఖాస్తు చేసేందుకు ముందుకు రారని అంతా భావించారు. అనుకున్నట్టే గతంలో కంటే ఈసారి దరఖాస్తులు సగానికి పడిపోయాయి. గతంలో 4 వేలకు పైగా దరఖాస్తులు రాగా,ఈసారి సగానికి తగ్గి 2181 దరఖాస్తులు రాత్రి 8గంటల వరకు వచ్చాయి. ఇంకా క్యూ లైన్ లలో మరికొంతమంది ఉండగా అధికారులు అప్పటివరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య అధికారికంగా ప్రకటించారు.



2లో

### బీసీ బంద్‌కి కాంగ్రెస్

# సంపూర్ణ మద్దతు

**కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:కేంద్ర ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ మరియు దివ్యాంగుల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు టి జీవన్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బందులో పాల్గొన్నారు.

### గాడి తప్పుతున్న

# విద్యార్థులు

**తల్లిదండ్రుల అతి గారాభమే కారణమా.. విద్యార్థుల ప్రవర్తనతో దిగజారుతున్న ఉపాధ్యాయుల విలువలు**




2లో

భీమారం, ప్రభాతవార్త: ఒకనాడు క్రమశిక్షణకు, ఉన్నత విలువలకు నిలయాలుగా ఉన్న విద్యా సంస్థలు నేడు విద్యార్థుల అదుపుతప్పిన ప్రవర్తనతో గాడి తప్పుతున్నాయి. భీమారం మండలంలో ఇటీవల వెలుగు చూస్తున్న పరిణామాలు సమాజ గమనానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఫ్యాషన్ పేరుతో వస్తున్న వింత హెయిర్ స్టైల్స్, చిరిగిన జీన్స్ ఉపాధ్యాయులను సైతం లెక్కచేయని ధోరణి విద్యా వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఎంత హెచ్చరించినా మార్పు రాకపోవడంతో, ఉపాధ్యాయులు నిస్సహాయ స్థితిలో ఉండిపోవాల్సిన దుస్థితి నెలకొంది.

# గాడి తప్పుతున్న విద్యార్థులు

## తల్లిదండ్రుల అతి గారాభమే కారణమా

## విద్యార్థుల ప్రవర్తనతో దిగజారుతున్న ఉపాధ్యాయుల విలువలు

**భీమారం, ప్రభాతవార్త:** ఒకనాడు క్రమశిక్షణకు, ఉన్నత విలువలకు నిలయాలుగా ఉన్న విద్యా సంస్థలు నేడు విద్యార్థుల అదుపుతప్పిన ప్రవర్తనతో గాడి తప్పుతున్నాయి. భీమారం మండలంలో ఇటీవల వెలుగు చూస్తున్న పరిణామాలు సమాజ గమనానికి ప్రమాద ఘంటికలు మోగిసున్నాయి. ఫ్యాషన్ పేరుతో వస్తున్న వింత హెయిర్ స్టైల్స్, చిరిగిన జీన్స్ ఉపాధ్యాయులను సైతం లెక్కచేయని ధోరణి విద్యా వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఎంత హెచ్చరించినా మార్పు రాకపోవడంతో, ఉపాధ్యాయులు నిస్సహాయ స్థితిలో ఉండిపోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ పరిణామాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, వైద్యులను సైతం ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల్లో భయం, గౌరవం కరువవడంతో మత్తు పదార్థాలకు అలవాటుపడడం, సిగరెట్ తాగడం, బైక్‌లపై ముగ్గురు అతి వేగంగా నడపడం, ప్రమాదాలకు కారణం కావడం వంటి సంఘటనలు పెరుగుతున్నాయి. రాత్రి ఆలస్యంగా పడుకుని, ఉదయం ఆలస్యంగా లేవడం, ఉపాధ్యాయులను బెదిరించడం వంటి ఘటనలు తీవ్రమైన సామాజిక సమస్యకు అద్దం పడుతున్నాయి. గురువును గౌరవించని సమాజం వినాశనానికి గురవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

### ఉపాధ్యాయుల చేతులు కట్టేసిన కొట్టొద్దు నిబంధన

పిల్లలకు చదువు చెప్పే విషయంలో ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. "కొట్టొద్దు! తిట్టొద్దు! కనీసం మందలించొద్దు, ప్రేమతో చెప్పాలి" వంటి నిబంధనలు వారి పనిని మరింత కష్టతరం చేస్తున్నాయి. హోమ్ వర్క్ అడిగినా, క్రమశిక్షణ కోసం కఠినంగా వ్యవహరించినా చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవాల్సి వస్తుందన్న భయం టీచర్లను వెంటాడుతోంది. ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ రావాలంటే దండన, భయభక్తులు ఉండాలనే వాదన బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో, ఈ నిబంధనలు విద్యా ప్రమాణాల పతనానికి పరోక్షంగా కారణమవుతున్నాయనే విమర్శ ఉంది.

### అతి గారాబం:

పిల్లల మార్పునకు 40శాతం తల్లిదండ్రులే కారణం!నేటి పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60శాతం కారణమైతే, 40శాతం తల్లిదండ్రులే బాధ్యత వహిస్తున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. "మావాడు చదవకున్నా పర్లేదు, కొట్టవద్దు" అని కొంతమంది తల్లిదండ్రులు అనడం, సొంత డబ్బుతో వింత హెయిర్ స్టైల్స్ చేయించడం వంటి చర్యలు క్రమశిక్షణ లోపానికి పరోక్షంగా సహకరిస్తున్నాయి.

### సోమరిపోతులుగా మారుతున్న అలవాట్లు:

పిల్లలు తమ సొంత లంచ్ బ్యాగులు శుభ్రం చేసుకోకపోవడం, చిన్నపాటి ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేయకపోవడం, ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం వంటి అలవాట్లు పిల్లలను సోమరిపోతులుగా మారుస్తున్నాయి.

### స్టేటస్ భ్రమ:

బయట తమ హోదా గొప్పగా కనిపించాలనే "రిచ్ లుక్, స్టేటస్" భ్రమలో తల్లిదండ్రులు తమ పిల్లల చేత ఇంటి పనులు చేయించడం మానుకుంటున్నారు. ఈ అతి ప్రేమ, అజ్ఞానం వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి.

### ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం:

విలువలు కోల్పోతున్న యువ! క్రమశిక్షణ లోపం కేవలం ప్రవర్తనకే పరిమితం కాకుండా, యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫాస్ట్ ఫుడ్‌కు అలవాటు పడడం, సమతుల్య ఆహారం తీసుకోకపోవడం, పెరుగు/మజ్జిగ వంటి ఆరోగ్యకరమైన వాటిని నిరక్ష ్యల్లి చేయడం వల్ల అల్సర్, బీపీ, చిన్న వయసులోనే అద్దాలు వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కష్టం, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోవడం కారణంగా యువత 15 ఏళ్లకే ప్రేమ, సిగరెట్లు, డ్రగ్స్, నేరాలు వంటి వాటికి అలవాటు పడుతున్నారని, అణకువ, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదనేది చేదు నిజం.క్రమశిక్షణ కరువు అనేది వ్యక్తిగత సమస్య కాదని, మొత్తం సమాజ ఆరోగ్యానికి సంబంధించిన అంశం. సాంకేతికత ప్రభావం పిల్లల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. ఈ సమస్యపై తక్షణమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసికట్టుగా దృష్టి సారించి, పిల్లలకు విలువలతో కూడిన జీవితాన్ని అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పిల్లలను బాధ్యతాయుతంగా పెంచాలి :**

పిల్లలను గారాబంతో పెంచకుండా, కష్టం గురించి తెలిసేలా బాధ్యతా యుతంగా పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. క్రమశిక్షణ కరువు అనేది వ్యక్తిగత సమస్య కాదని, మొత్తం సమాజ ఆరోగ్యానికి సంబంధించిన అంశమని, ఈ సమస్యపై తక్షణమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసికట్టుగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మన్నెగూడెం గ్రామ తాజా మాజీ సర్పంచ్.

**భయంతోనే పిల్లలకు బాధ్యత :**

పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల భయం ఉన్నప్పుడే బాధ్యతలు తెలిసి వస్తాయి. తల్లిదండ్రులు ముందుగా టీచర్ అంటే గౌరవం, భయం ఉండేలా పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలి, పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు దండించినా పెద్దగా పట్టించుకోవద్దు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలు రాత్రిల్లు బయట తిరగకుండ చూసుకోవాలి.

శ్రీధర్ రెడ్డి, ఎస్.ఐ, మేడిపల్లి పోలీస్ స్టేషన్.

**పిల్లలకు గౌరవ, మర్యాదలు అలవాటు చేయాలి :**

రేపటి సమాజానికి కేవలం పూజలు, ప్రార్థనలు మాత్రమే కాకుండా, బాధ్యత, మర్యాద, గౌరవం, కష్టం, నష్టం, ఓర్పు, సహనం, మానసిక ధృఢత్వం, కుటుంబ బంధాలు, దైవ భక్తి, దేశ భక్తి వంటి విలువలను అలవాటు చేయాలి.

కటుకం నరహరి, ప్రాథమిక వైద్యులు, మన్నెగూడెం.

**ఉపాధ్యాయులను నిందించవద్దు :**

విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఉపాధ్యాయులు ఆరాటపడతారని, పిల్లల విద్యపై ఉపాధ్యాయులను నిందించవద్దు. ఈ సమస్యకు పరిష్కారం తల్లిదండ్రుల నుండే మొదలవ్వాలి. ఉపాధ్యాయులను నిందించే ధోరణిని మానుకోవాలి.

మధుసూదన్ రెడ్డి, ఎంఈవో భీమారం.

# ఆత్మగౌరవ పోరాటం అభాసుపాలు

## బీసీ బందులో వర్ధన్నపేట ఎమ్మెల్యే డ్యాన్స్

## సుమారు రెండు కోట్ల బీసీల కోసం పోరాటం ఇదేనా

## ఎమ్మెల్యే తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాలు

**వరంగల్ బ్యూరో అక్టోబర్18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల జనాభా కలిగిన బీసీలు వారికి న్యాయ మైన రిజర్వేషన్ వాటా కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా బీసీ సంఘాలు రాష్ట్ర స్థాయిలో బందు పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం రాష్ట్రమంతా సబ్బండ వర్గాలు బీసీల కోసం బందు పాటిస్తుంటే వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నాగరాజు డిజే పాటలతో చిందులేసారు. ఎమ్మెల్యే డ్యాన్సులు వేయడం సిగ్గుచేటని ప్రజా సంఘాల నాయకులు సామాజిక మాద్యం వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల బిసిల ఆకలి పోరాటం, అధికారం, ఉద్యోగాల్లో వాటాకోసం చేస్తున్న ఆత్మగౌరవ పోరాటం సాగిస్తుంటే, భాగస్తుడై నిరసన చేయాల్సిన ఎమ్మెల్యే ఇలా వ్యంగ్యంగా కుప్పి గంతులు వేయడం బీసీలను అవమాన పరచడం అని పలువురు సామజిక వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాటలకు డాన్సులు వేస్తూ బీసీల ఆత్మ గౌరవం దెబ్బ తీశారని వర్ధన్నపేట బీసీ ఐక్య వేదిక మండిపడింది. బీసీలకు రిజర్వేషన్లు రాకుండా చేస్తున్నారని కడుపు మండి రాష్ట్ర బంద్ కు పిలుపునిస్తే అండగా నిలవక పోయినా పర్వాలేదు ఇలా స్టెప్పులతో అగౌరవ పరిచి బంద్ ప్రభావాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బహిరంగంగా బీసీ బిడ్డలకు క్షమాపన చెప్పాలని బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేసాయి.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# మెరుగైన వైద్యం అందించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటీ ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. శనివారం వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, సిబ్బందితో ప్రజారోగ్య పథకాల అమలు, ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లిశిశు సంరక్షణ వంటి అంశాలపై నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ సర్వే నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ఏఎన్సి రిజిస్ట్రేషన్ మూడు చెకప్ లు తేదీలుగా వారిగా చేయాలని అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు మొదలగు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




## వైద్యాధికారులు పనితీరు

# మెరుగుపరుచుకోవాలి

## ప్రసవాల సంఖ్య పెంచాలి కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి,వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి.. ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు,ఎన్ఆర్సీ రిపోర్ట్, ఆరోగ్య మహిళ, ఎన్ సీడీ రిపోర్ట్ , డెంగీ కేసులు, శుక్రవారం సభ, టీబీ కేసులు, వ్యాక్సినేషన్, ఓపీ, ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ కేసుల వివరాలు, ప్రైవేటు నుంచి ప్రభుత్వాసుపత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం, ప్రసవాల సంఖ్య తగ్గడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిరక్ష ్యల్లి వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి,ఐపీ సేవలు పెంచితే ప్రసవాలు పెరుగుతా యని పేర్కొన్నారు.గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సెలింగ్ చేయాల న్నారు. వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, సకాలంలో పూర్తి చేయాలన్నా రు. ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నిక్షయ్ పోర్టల్ లో టీవీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నా రు. నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి: ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు, వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్ష నిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు. డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డుపై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకట రమణ, పీఓ సనా, పీహెచ్ సీ వైద్యాధికారులు, పాల్గొన్నారు.

# చివరి రోజు భారీగా దరఖాస్తులు

## గతం కంటే సగమే...

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు శనివారంతో గడువు ముగిసింది. దరఖాస్తు ఫీజు పెంచడంతో వ్యాపారులు దరఖాస్తు చేసేందుకు ముందుకు రారని అంతా భావించారు. అనుకున్నట్టే గతంలో కంటే ఈసారి దరఖాస్తులు సగానికి పడిపోయాయి. గతంలో 4 వేలకు పైగా దరఖాస్తులు రాగా,ఈసారి సగానికి తగ్గి 2181 దరఖాస్తులు రాత్రి 8గంటల వరకు వచ్చాయి. ఇంకా క్యూ లైన్ లలో మరికొంతమంది ఉండగా అధికారులు అప్పటివరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య అధికారికంగా ప్రకటించారు. దీంతో ఇప్పటివరకు జిల్లాలో 94 మద్యం దుకాణాలకు గాను 2181 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.రెండేళ్ల క్రితం నిర్వహించిన మద్యం దుకాణాల కేటాయింపుల్లో 4వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈసారి కూడా అదే స్థాయిలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేసిన వారి లెక్క తప్పింది.అందుకు ప్రధానంగా దరఖాస్తు ఫీజు పెంచడం ఒక కారణమైతే,లైసెన్స్ ఫీజు పెంచడం కూడా మరో కారణం అయ్యిందని వ్యాపారులు,అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అర్థరాత్రి వరకు మరో 500 దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని,కార్యాలయంలో క్యూలైన్ వేచి ఉన్నవారికి మాత్రమే అవకాశం కల్పిస్తామని అధికారులు తెలిపారు.గత ఏడాది కేవలం దరఖాస్తుల ద్వారానే 80 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఈసారి దరఖాస్తులు భారీగా తగ్గడంతో సుమారు 65కోట్లు వరకు సమకూరినట్లు తెలుస్తుంది.



# బీసీ బంద్‌కు మద్దతు,బైక్ ర్యాలీతో నిరసన

### పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆదేశాల మేరకు,బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జూలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రఘువీర్ సింగ్ బీసీ బంద్ కు మద్దతు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని,మన రాష్ట్ర అభివృద్ధిలో బీసీల పాత్ర ఎనలేనిదని రైతు నుంచి కార్మికుడి వరకు,విద్యార్థి నుంచి వ్యాపారి వరకు ప్రతి బీసీ మన సమాజానికి వెన్నెముక లాంటి వారని,వారి కృషి మరువలేనిది,కానీ అలాంటి మన బీసీలకు మాత్రం ఇంకా న్యాయం జరగడం లేదని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు మాటల్లోనే మిగిలిపోయాయనీ,అలాంటి హామీలను నెరవేర్చడానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ ప్రశ్నిస్తూనే ఉంటామని, బిఆర్ఎస్ పార్టీ తరఫున మన బీసీ సోదరులకు మేము భరోసా ఇస్తున్నామని,42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఈ పోరాటం ఆగదనీ,విద్య,ఉద్యోగం,స్థానిక సంస్థల్లో బీసీలకు సరైన వాటా రావాలనీ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అలాగే కేంద్రం కూడా వెంటనే చట్ట సవరణ చేసి ఈ రిజర్వేషన్ వ్యవస్థను రాజ్యాంగ హామీతో అమలు చేయాలనీ,ఇది కేవలం బీసీల హక్కు మాత్రమే



కాదనీ,సమాజంలోని సమానత్వానికి,అవసరమైన న్యాయమనీ,రాష్ట్ర వ్యాప్తంగా మన బంద్ శాంతియుతంగా,బలంగా సాగాలనీ,బీసీ హక్కుల కోసం ఈ ఉధృత పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలియజేయడం జరిగింది.తదనంతరం సమాన హక్కులు,సామాజిక న్యాయం కోసం,అంటూ నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో దుకాణాల బంద్ చేసి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సతీష్,చొప్పరి శేఖర్,ర్యాకం భాస్కర్,కొత్త శ్రీధర్,పూరెల్ల గంగయ్య,రేషవేని మల్లేశం,కత్తెర్ల రాయమల్లు,పొట్టాల మల్లేశం, పాతకుల అనిల్,తొగరు శ్రీనివాస్, ఉయ్యాల వెంకటేష్,ఎండి. అంకూస్,జెకె యాదవ్,కోడూరి మహేశ్,గంగిపల్లి శ్రీనివాస్, మేర శ్రీను,మల్లెత్తుల కనకయ్య,బండి రాజయ్య,పెద్ది భరత్,మడ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి నేత్రాలు దానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**




యైటింక్లయిన్‌కాలనీలోని గాంధీనగర్ ఎండి 2ఎ క్వార్టర్‌లో నివాసముండే కాకి సీతారత్నం (77) శుక్రవారం కన్నుమూశారు. నేత్రదానంపై మృతురాలి కుటుంబ సభ్యులకు సాంబ శివ నాయుడు అవగాహన కల్పించారు. దీంతో ఆమె నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు భర్త సత్యనారాయణ, కొడుకు రాంబాబు, కూతుర్లు వెంకట లక్ష్మి సుజాతలు అంగీకరించారు. శనివారం మృతురాలి నేత్రాలను సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు పర్యవేక్షణలో ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ నేత్రదానం చేసినందుకు పలువురు అభినందించారు.

# పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ఎన్నికల్లో వరసగా నాలుగవ సారి ప్రధాన కార్యదర్శిగా ఘన విజయం సాధించిన కొట్టె సదానందం, కార్యవర్గాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పెద్దపల్లి జిల్లా టిఎన్‌జిఓ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ బొంకూరి శంకర్ శనివారం ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ కార్యవర్గంలో కొట్టె సదానందం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడుగా జనార్దన్ రావు , సాంస్కృతిక కార్యదర్శిగా ఎడ్ల మహేందర్, కోశాధికారిగా కేశెట్టి వేణు, కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, లింగారావ్, తొడుపునూరి కృష్ణమూర్తి, వీరేశ్వర రావు, రవీందర్, సదానందంలు ఎన్నిక కాగా వారికి, సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ కార్యదర్శి పిస్క సత్యనారాయణ, సహాధ్యక్షులు శ్రీధర్, కొమురయ్య, టిఎన్‌జిఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, రాజాప్రసాద్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి

### -ఎస్సై రమేష్

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం లోని కేజీవీబీ పాఠశాల విద్యార్థినీలకు అవగాహన సదస్సును ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి వారు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు అలాగే మైనర్ డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలని అబ్బాయిలు మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలని అసభ్యంగా ఉండరాదని ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్ళకూడదు తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని సూచించారు



## నేరాలు-దారుణాలు

# గుండెపోటుతో డైరెక్టర్ మృతి

**ప్రభాతవార్త కొనరావుపేట:**



కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల ఆనందం(50) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ గా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన గజ్జల ఆనందం ఎన్నిక కాగా ఆయన నివాసంలో హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య సుజాత ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. కాగా ఒకే సంవత్సరంలో ముగ్గురు సింగిల్ విండో డైరెక్టర్లు మృతి చెందడం చర్చినీయంశంగా మారింది వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పల్లం సత్తయ్య, శివంగళ్ళపల్లి గ్రామానికి చెందిన బాల్ రెడ్డి శనివారం గర్జనపల్లి గ్రామానికి చెందిన ఆనందం మృతి చెందడంతో కోనరావుపేట సింగిల్ విండోలో ముగ్గురు డైరెక్టర్లను కోల్పోయింది. ఒకే సంవత్సరంలో ముగ్గురు డైరెక్టర్లును కోల్పోవడంతో సింగల్ విండో రైతులు పాలకవర్గం ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన మోరే ఋషి అనే విద్యార్థి శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఋషి జమ్మికుంటలో ఐటిఐ సెకండియర్ చదువుతున్నాడు. ఋషి ఆత్మహత్యకు కారణాలు తెలియ రాలేదు. ఋషి మృతి తో కుటుంబంలో విషాదం నెలకొంది. ఎదిగిన కొడుకు కళ్ళ ముందే మరణించడంతో ఆ కుటుంబం కన్నీళ్ళ పర్యంతం అయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బంద్‌లో పాల్గొన్న ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు

**చందుర్తి అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ బందుకు అన్ని రాజకీయ పార్టీలు, బీసీ జేఏసీ సంఘాలు పిలుపునివ్వగా చందుర్తి మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కూడా బందులో పాల్గొన్నారు.ఎన్గల్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు కుసుంబా జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలను మూసి వేయించారు, బండపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు ఇసాక్ ఆధ్వర్యంలో పాఠశాలలతో పాటు దుకాణాలను కూడా మూయించారు, మిగతా గ్రామాల్లో కూడా వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాఠశాలలను, దుకాణాలను ముయించారు.

# పాండవుల గుట్టపై అయ్యప్ప పాట చిత్రీకరణ

**కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై ఉన్న జగత్ మహామనేశ్వర స్వామి ఆలయంలో, అయ్యప్ప నీ రూపం మాలోపదిలం, అనే పాట చిత్రీకరణ జరిగింది. ఈ పాట ఒక పల్లవి తో పాటు మూడు చరణాలను కొండపైన శ్రీ జగత్ మహామనేశ్వర స్వామి దేవాలయం పైన చిత్రీకరించారు. చంద్రమోళి జర్నలిస్ట్ రచించిన ఈ పాట వడ్లకొండ అనిల్ కుమార్ పాడారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు అయిన దంతనపల్లి స్వామి, కన్నె స్వాముల సహాయ సహకారాలతో సింగర్ వడ్లకొండ అనిల్ కుమార్ నటించారు. కెమెరామెన్ శాంతి రాజు తన బృందంతో అయ్యప్ప పాటను చిత్రీకరించారు.



## రైతులు అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చెయ్యాలి

ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్




**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని కట్లకుంట గ్రామంలో అరటి పంట సాగుపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు వరి, పత్తి వంటి సాంప్రదాయ పంటలే కాకుండా అధిక ఆదాయం ఇచ్చే అరటి సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు. అరటి సాగుతో తక్కువ కాలంలో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. అరటి సాగును ప్రోత్సాహించడానికి ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ లో అరటిపండు కు మంచి డిమాండ్ ఉందని, ఢిల్లీ వ్యాపారస్థులు కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.టిష్యూ కల్చర్ అరటి మొక్కలు సరఫరా చేసే కంపెనీ ల గురించి, అరటి సాగులో నాణ్యమైన దిగుబడికి అవలింభించాల్సిన పద్ధతుల గురించి వివరించారు.అరటి నీరు నిల్వని భూముల్లో సాగు చేసుకోవచ్చని, గెలల బరువు పెరగడానికి తప్పనిసరిగా సూక్ష్మ పోషకాల మిశ్రమం స్ప్రే చేయాలని, ఉద్యాన శాఖ ద్వారా ఎకరానికి రూ. 28వేల సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు.మేడిపల్లి మండల వ్యవసాయ అధికారి శషాహిద్ మాట్లాడుతూ అరటి సాగుపై ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఒక పాసుపోర్టు సైజు ఫోటో, సంబంధిత హెచ్ఈఓ, ఏఈఓకు లేదా జగిత్యాల ఉద్యానశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వ్యవసాయ విస్తరణ అధికారి రాధ, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బిసి బంద్

కోరుట్ల, ప్రభాతవార్త :



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన బందు విజయవంతమైంది. పట్టణం లోని ఆర్టీసీ డిపో బస్సులు పరిమితం కాగా పట్టణంలోని వ్యాపార, వాణిజ్య కేంద్రాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు ఈ బంద్ కు బైక్ పై వెళ్ళి స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ లో బిల్లులను రెండు చట్ట సభల్లో ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపించగా ఆమోదం తెలుపక పోవడం తో సుప్రీంకోర్టు హై కోర్టులను ఆశ్రయించ వలసి వస్తుందని తెలిపారు అంతేకాకుండా రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు ఇక్కడ"సై" అంటూనే ఢిల్లీకి వెళ్ళాక"నై" అంటున్నారని తీవ్రంగా విమర్శించారు. బీసీ బిడ్డల నోటి వద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని కోరుతున్నామన్నారు. అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బిసి బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని జువ్వాడి నర్సింగరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో బంద్ విజయవంతం

మల్యాల , ప్రభాతవార్త

బీసీ లకు రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా శనివారం మల్యాల మండలం కేంద్రంలో బంద్ విజయవంతం అయింది, ఈ సందర్భంగా పలు వ్యాపార, దుకాణాల, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు, బంద్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఉదయం నుండి కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు కూడా ర్యాలీ నిర్వహించి బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## ఘనంగా అరుణోదయ వైభవం 2025 వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :




కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల సీనియర్ విద్యార్థిని విద్యార్థులు జూనియర్ విద్యార్థిని విద్యార్థులకు స్వాగత వేడుకలు " అరుణోదయ వైభవం2025 " కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా అధ్యక్షులు ఎంఏ. బారీ మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని వాడుకొని, ప్రస్తుత సమాజంలో పోటీ తత్వం నేర్చుకొని, ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశామన్నారు. ఉద్యోగాల కన్నా, ఎంటర్ప్రెనెర్ గా ఎదిగి, వ్యాపారాన్ని శాసించాలని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, మాస్ట్రో విద్యా సంస్థల చైర్మన్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ నేను కూడా శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థినే అని గుర్తు చేశారు. ఆ సమయంలో నుండి 32 సంవత్సరాలుగా ఉన్నత విద్యను విద్యార్థులకు అందిస్తుందన్నారు. వ ఇంటర్ తర్వాత అత్యున్నత స్థాయి ఈ డిగ్రీ స్థాయి అని, ఈ మూడు సంవత్సరాల చదువును, 5డి ఫార్ములగా, మొదటి డి డ్రీమ్, రెండవ డి డిటర్మినేషన్, మూడవ డి డేర్ , నాల్గవ డి డిసిప్లిన్, ఐదవ డి డెస్టినేషన్ అని, వీటితో ఉన్నతమైన విద్యను అవలంభించి అత్యున్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థిని ల నృత్యాలు విద్యార్థులను, ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో లిటిల్ జీనియస్ కరస్పాండెంట్ ట్రస్మా జనరల్ సెక్రెటరీ బండి మహదేవ్, శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్లు కోడెల రాజేంద్రప్రసాద్, కొత్త రాజు, ఉపన్యాసక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలుకై పోరాటం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.




**మెట్ పల్లి,ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ల అమలుకై కాంగ్రెస్ పార్టీ పక్షాన,పార్టీలకతీతంగా పోరాటం చేస్తామని,బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసినా..కోర్టు రిజర్వేషన్ల అమలును ఆపడం చాలా బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు.బీసీ రిజర్వేషన్ల అమలుకై రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా.. మెటుపల్లి పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించగా.. ఇందుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జేఏసీ నాయకులతో కలిసి వాహన ర్యాలీలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై అన్ని పార్టీలు కలిసి కట్టుగా పోరాటం చేయడం హర్షించదగ్గ విషయమని,బీసీ ల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందని,రిజర్వేషన్ల కోసం రెండు ఉభయ సభల్లో ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపడం జరిగిందని పేర్కొన్నారు.బీసీలకు న్యాయం జరిగే వరకు అందరితో కలిసి కృషి చేస్తామని,బీసీ ల రిజర్వేషన్ల విషయమై కోర్టు వారు కూడా పునరాలోచించాలి అని కోరారు.ఈకార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు పుప్పాల లింబాద్రి,తొగిటి అంజయ్య,ఆకుల లింగారెడ్డి,జెట్టి లింగం,బొడ్ల రమేష్,బోయినిపల్లి చంద్రశేఖర్ రావు,ఎర్రోళ్ళ హనుమాండ్లు,కొమిరెడ్డి లింగారెడ్డి, ఉప్పుల నాగభూషణం,పిప్పెర రాజేష్, పూదరి నర్సాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## గోశాల నిర్మాణానికి భూమి పూజ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గోమాతల కొరకు శనివారం ఆలయ ప్రాంగణం లో షెడ్డు నిర్మాణానికి ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహాచారి ప్రత్యేక పూజలు చేపట్టగా, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో సంరక్షణ అనేది చాలా ముఖ్యమని, గోవులను సంరక్షించడమే కాకుండా గోపూజ చేస్తే ముక్కోటి దేవతల పూజ చేసినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో బీసీల సమర శంఖం


హక్కుల సాధనకై రోడ్డెక్కిన జన సమూహం



**భీమారం, ప్రభాతవార్త :** బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బీసీలు తమ హక్కుల కోసం ఖిబీసీ గర్జనఖి కార్యక్రమం విజయవంతమైంది. రాజ్యాధికారంలో 42 శాతం వాటా కావాలనే ప్రధాన డిమాండ్‌తో బీసీ వర్గాలు మండల కేంద్రంలోని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు గుగ్గిళ్ల రవిగౌడ్ మాట్లాడుతూ రాజ్యాధికారంలో బీసీలు చాలా వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బీసీలు విద్య, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. నేటి బీసీలు మేల్కొనకపోతే రేపటి తరాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కేవలం ఒక్క పిలుపుతో బీసీలందరూ ఏకమై ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చన నిర్వహించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా వాటికి అలవాటు పడకుండా కోరుట్ల పట్టణంలోని పలు కాలేజీల్లో యువత చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, నాయకులు రాజ్ కుమార్, గంగాధర్, వినోద్, సురేందర్, అన్వర్ లతోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## బీసీ జే.ఏ.సి ఇచ్చిన బందు విజయవంతం

ఓదెల, ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుల పిలుపు మేరకు ,జిల్లా పార్టీ ఆదేశాల తో ఓదెల మండలం లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఓదెల గ్రామం లో దుకాణ దారులు వార్తావ్యాపారాలు బీసీ లకు చట్ట సభల్లో 42!! రిజర్వేషన్ కల్పించాలను కోరుతూ బంధు పాటించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అని బీసీ లకు 42!! రిజర్వేషన్ ఇస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారం లో కి వచ్చారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా వాగ్దానలు అమలు చేయాలని గ్రామ వ్యాపారాలు దుకాణా దారులు ప్రజలు బందులో పాల్గొని విజయవంతం చేశారని వారన్నారు ఈ కార్యక్రమం లో మండల బీజేపీ ఉప అధ్యక్షులు రానేని రాజేంద్ర ప్రసాద్ కార్యదర్శి మెరుగు సారంగం బీజేపీ నాయకుడు తీర్ల కుమార్ బీజేవైఎం నాయకుడు దాత రాకేష్ పటేల్ బూత్ అధ్యక్షులు వంగరి చందు రానేని శివ శ్రీకాంత్ సాయి శతల్ల కుమార్ బేరం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని పిజి కళాశాలలో ఎకో బజార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని యూనివర్సిటీ పిజి కళాశాలలో కేంద్ర ప్రభుత్వ అటవీ, పర్యావరణ మార్పుల శాఖ, తెలంగాణ హరితహారం ఆధ్వర్యంలో కళాశాల స్థాయి ఎకో బజార్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇనుగాల మనోహర్ హాజరై ఎకో బజార్ స్వదేశీ దీపావళి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించడానికి, మెరుగుపరచు కోవడానికి ఎకో బజార్ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హరిత దళం పెద్దపల్లి జిల్లా అంబాసిడర్ అంజన్ కుమార్, ఎకో బజార్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై.ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబికా, డాక్టర్ రఘుపతి, అనిల్ కుమార్, శ్యాం ప్రసాద్, ఎంబిఎ, ఎంకామ్ విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

## అంతర్గాంలో పోషణ అభియాన్ పోషణమాసం

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండలంలోని రైతు వేదికలో శనివారం పోషణ అభియాన్ పోషణమాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయన సతీమణి మనాలీఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణులకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

-గండు సంజీవ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

జూలపల్లి,ప్రభాత వార్త:



జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ శుక్రవారం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రి చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించటంతో శనివారం జూలపల్లి మండలం కాచపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తదుపరి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గండు సంజీవ్ అంతిమ యాత్రలో పాల్గొని తన పాడే మోసిన ఎమ్మెల్యే విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ నియోజక వర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్‌శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్లు, పలు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజక వర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఆ రోడ్లు, ఇప్పటికీ ప్రారంభించని పనులు, సిఆర్ఆర్, ఎంఆర్ఆర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈఈలు సుదర్శన్ రెడ్డి, లక్ష్మణ్ రావు, డిఈలు పనవనకుమారి, సత్యనారాయణ, విష్ణువర్ధన్, ఎఈలు ఉన్నారు.

## పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం, తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం, 2024లో పటాకులు వాడే దీపావళి రోజున, కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయని, దీని వల్ల ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు పడే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి 10:00 వరకు) మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు, ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు. ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పేర్కొన్నారు.

## 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ రాస్తారోకో, బందు

ఓదెల, ప్రభాతవార్త:





ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామములో బీసీలకు మద్దతుగా 42శాతం రిజర్వేషన్ కల్పించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్న పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఒక గంట పాటు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున్న నినాదాలు చేయడం జరిగింది.42శాతం రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ పోలీసులతో వచ్చి ఆందోళన కార్యక్రమాన్ని విరమింపజేశారు అదేవిధంగా ఓదెల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఓదెల గ్రామంతోపాటు మండ లంలోని అన్ని గ్రామాలలో వాణిజ్య వ్యాపార సంస్థలు,బ్యాంకు లు, పాఠశాలలు,కాలేజీలు బంద్ చేశారు ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ జడ్పీటీసీ రెడ్డి స్వరూప శ్రీనివాస్ గౌడ్,చర్లపల్లి సురేష్ గౌడ్,బినవేణి పర్శరాములు,గోవిందుల ఎల్లస్వామి,వేయిగాండ్ల తిరుపతి,గడ్డం అజయ్,జీల రాజు,గట్టు వినయ్ గౌడ్, మారెల్లి రవీందర్, వేణు ఓదెలలో ఏఎంసి మాజీ చైర్మన్ బోడకుంట నరేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు పోలో రమేష్, ఆలయ మాజీ డైరెక్టర్ చింతం వెంకటస్వామి, సూత్రాల శ్రావణ్ నాగపురి పైడి దిడ్డికి శంకరయ్య బోడకుంట నాగరాజు అల్లం తిరుపతి బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నినాదాలతో మార్మోగిన కొడిమ్యాల

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలన్నీ జై బీసీ జై జై బీసీ నినాదాలతో మార్మోగాయి. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం రోజున బీసీ బంద్ మండలంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు, అఖిలపక్ష నాయకులు, రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, జేఎన్‌టీయూహెచ్ కళాశాల, ఆఫీసులు, వాణిజ్య మరియు రవాణా రంగాలన్నీ మూతపడ్డాయి. బీసీలకు విద్య, ఉపాధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయమైన వాటా రావాలని బీసీ నాయకులు గళం విప్పారు. సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్ మాట్లాడుతూ బీసీలను హక్కుల నుండి దూరం చేయడం ఇక సహించం. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు రావాలి. ప్రభుత్వం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని హెచ్చరించారు. బీసీల గళం మరింత ఉధృతంగా వినిపించగా సామాజిక న్యాయ సాధనలో ఈ బంద్ చారిత్రాత్మకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.నాయకులు పులి వెంకటేష్ గౌడ్, నారాయణ గౌడ్, సురుగు శ్రీనివాస్, రాచకొండ చందు, బోగ రాకేష్, కూనవేని రాజశేఖర్, నసీరుద్దీన్, లాగల రాజేశం, సరిపెల్లి రత్నాకర్, కొలకాని సత్యం, గాజుల అజయ్, కొత్తూరి స్వామి, సాయి కళ్యాణ్, నిఖిల్, కార్తీక్, సంతు, మహేంద్ర, హరిందర్, పరశరాములు, రవి, కరుణాచారి, మొగిలి రాకేష్, సన్నీ, కాయిత రాజు, శ్రీను రాజు, గుర్రం నర్సయ్య, రవి, నాంపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతే కోయాలి

వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు

చందుర్తి అక్టోబరు 18 ప్రభాతవార్త:

వరి పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతే కోతలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి కోత యంత్రాల యజమానులతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ హార్వెస్టర్ యజమానులు వరి కోతలు కో సేటప్పుడు తప్పనిసరిగా వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తరువాత మాత్రమే కోయాలన్నారు.కోత మిషన్ ఉపయోగించేటప్పుడు బ్లోయర్ ఆన్ లో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ భూపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఏపిఎం పవన్, సింగిల్ విండో సీఈవో శ్రీ వర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ లు శ్రీనివాస్, మహేందర్ వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు




**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మహిళలు ప్రభుత్వ పథకాలను ఆర్థిక అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణ మెప్మా భవనంలో మహిళా సంఘం సభ్యులతో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు అన్ని రంగాల్లో రానిస్తున్న మహిళలు ఆర్థిక విషయాల మీద అవగాహనా పెంచుకోవాలని, ప్రభుత్వ పథకాల్ని , ఇన్సూరెన్స్ ని వినియోగించుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాల్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే పేదరికం నుండి బయట పడతామని అన్నారు. అంతకుముందు న్యాయమూర్తులు వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం న్యాయమూర్తులకు మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఎజిపి హఫీజ్, కమీషనర్ తోగిటి మోహన్, సిఐ వి. అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, మేనేజర్ వెంకటలక్ష్మి ఆర్వో మీర్జా అహ్మదుల్లా బేగ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ టీఎంసీ సౌమిడి శివ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ బార్ అసోసియేషన్ సభ్యులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు పాల్గొన్నారు.

## బీసీ బంద్ సక్సెస్ కు కాంగ్రెస్ మద్దతు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని కోరుతూ బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపునకు శనివారం కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతూ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నట్లు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ బిల్లు ను రాష్ట్ర క్యాబినెట్ ఆమో దించిందని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని పలు వ్యాపారస్తులను బిసి బందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూత్ర నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, కల్లెడ గంగాధర్, సింగరపు అశోక్, బైండ్ల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడికి పరామర్శ

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**

మెట్ పల్లి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ తండ్రి ఇటీవల మరణించడంతో... ఆయన కుటుంబాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు క్లబ్ సభ్యులతో కలిసి శనివారం పరామర్శించారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇల్లెందుల నాగరాజు, ఇల్లెందుల రాజు తదితరులు పాల్గొన్నారు



## సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ ఐక్య సంఘాల బంద్ పిలుపుమేరకు మెట్ పల్లి ఆర్టీసీ డిపోలో బస్సులు వివిధ రూట్లలో నడవకపోవడంతో డ్రైవర్లు కండక్టర్లు కార్మికులు సిబ్బంది కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ బందు నేపథ్యంలో ఆర్టీసీ కార్మికుల ఆకలి తీర్చేందుకు క్లబ్ మాజీ అధ్యక్షులు వేముల బృగు మహర్షి జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం మెట్ పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ కార్మికులకు అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జనరల్ సెక్రెటరీ సురికంటి జైపాల్ రెడ్డి, కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, నాంపల్లి వేణుగోపాల్, ఆల్రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నంలో బంద్ విజయవంతం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ సంఘాల రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇబ్రహీంపట్నంలో పాఠశాలలు , కళాశాలలు, ప్రైవేట్ వాణిజ్య, దుకాణవ్యాపార సముదాయా దారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ కు సహకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీలు తిమ్మని రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, నాయకులు దేశెట్టి జీవన్, ముక్కెర వేణుగోపాల్, కనుక జగన్, కాశిరెడ్డి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు, ప్రజలు

కాంగ్రెస్ నాయకులు విజయ్ ఆజాద్



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు, ప్రజలు గత 70 సంవత్సరాలుగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాలలో వెనుకబడిన బహుజన బీసీ సామాజిక వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కొన్ని శక్తులు నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని, దీనిని ఎదుర్కోవడానికి బహుజన బీసీ సామాజిక వర్గాలు ఏకం కావాలని టి పి సి సి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వగా,అందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో, స్థానిక బీసీ నాయకులతో కలిసి మెట్పల్లిలో శనివారం విజయ్ ఆజాద్ బంద్ లో పాల్గొన్నారు. ఇదివరకే బీసీ బిల్లు పై హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసిన ఆజాద్ తరపున.. సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ తమ వాదనలు వినిపిస్తున్న విషయం విధితమే ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ,పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, యామరాజయ్య, జెట్టి లక్ష్మణ్, న్యాయ వాది సురభి అశోక్, ఎండి రైసొద్దీన్, జాజాల రాజగోపాల్, కాజా అజీమ్, పొన్నాల యల్లేష్, రాజా గౌడ్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## బి సి బందు విజయవంతం చేసినందుకు ప్రజలకు ధన్యవాదాలు

బిసి జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి.




**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం పట్టణం లో విద్య సంస్థలు వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బందు చేసినందుకు, ఈ బందుకు సహకరించిన రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు బీసీ సంఘాల నాయకులకు, బందు కు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలు మద్దతు ఇచ్చినందుకు బిసి జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప , మా వాటా మాకెంతో అనే నినాదంతో ఈరోజు మెట్పల్లి పట్టణంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి బందును విజయవంతం చేయడం జరిగింది తెలంగాణలో బీసీలు దాదాపు 55 శాతం ఉంటే వారికి కేవలం స్థానిక సంస్థలలో 27!! రిజర్వేషన్లు కల్పించడం బాధాకరమని మా వాటా మాకెంతో అనే నినాదంతో ఉద్యమాలు చేస్తామని తెలిపారు గౌరవ ప్రధానమంత్రి గారు వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా పార్లమెంటులో చట్టం వెంటనే తీసుకురావాలని మరియు చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు తెలంగాణ ఏర్పాటు కొరకు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏ విధంగానైతే సకల జనుల సమ్మెలో పాల్గొన్నారో భవిష్యత్తులో బీసీ రిజర్వేషన్ల కొరకు శాంతియుతంగా ఉద్యమాలు చేసి దానికి అన్ని వర్గాల ప్రజలు మరియు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపాలని కోరారు.ఈబందు కార్యక్రమంలో బిసి నాయకులు, కన్వీనర్ తోగిటి అంజయ్య నాయకులు బొమ్మనశంకర్ నల్ల ,వెంకటేశ్వర్లు, దోమకొండ రమేష్, రమేష్ యాదవ్ , దేవేందర్ లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు చంద్రశేఖర రావు, బొడ్ల రమేష్, ఆకుల ప్రవీణ్, సుఖేందర్ గౌడ్ ,ఆకుల హనుమాన్లు, వడ్డేపల్లి శ్రీనివాస్, బత్తుల లక్ష్మణ్, ఉస్మాన్, జెట్టి లింగం, ఆకుల లింగారెడ్డి, షాకీర్, బొడ్ల ఆనంద్, యామరాజయ్య,ఎర్రోళ్ల హనుమాండ్లు వందలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అయ్యప్ప ఆలయం లో ఉత్తర నక్షత్ర వేడుకలు

అయ్యప్ప స్వామి కి పంచామృత అభిషేకాలు

ఆలయం లో ప్రదక్షిణ లు చేసిన భక్తులు

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి ఆలయం లో ఉదయం నుండి భక్తులు 18,51,108 వారి నచ్చినట్లు ప్రదక్షిణ లు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల ఆధ్వర్యం లో అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనతరం ఆలయకమిటీ ఆధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం,చకరభిషేకం నిర్వహించి ,అష్టోతర,నిత్యహరతులు, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, సహకార సంఘ చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి ,కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ, అయ్యప్ప స్వామి దీక్ష పరులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లంతకుంటలో బంద్ ప్రశాంతం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు ఇల్లంతకుంట మండలములో శనివారం బంద్ ప్రశాంతంగా చేపట్టారు.ముఖ్యంగా మండల కేంద్రములో వర్తక, వాణిజ్య వ్యాపారులు, హోటల్ యజమానులు ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలు స్వచ్ఛందగా బంద్ పాటించారు.అధికార పార్టీ నాయకులతో పాటు,ప్రతిపక్ష బి ఆర్ ఎస్,బిజెపి,కమ్యూనిస్ట్, బిఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్ లో పాల్గొన్నారు.42!! బీసీ లకు ఎన్నికల్లో రిజర్వేషన్ కేటాయించాలని అన్ని పార్టీలు ముక్త కంఠముతో మద్దతు పలుకుతున్నారు.అన్ని పార్టీలు సపోర్ట్ చేసినప్పుడు బంద్ ఎవరికీ వ్యతిరేఖంగా జరుగుతుందోనని మేధావులు చర్చించుకుంటున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న పోరాటం ఎవరిపై అనేది అర్థం కాని



ప్రశ్న.నాయకుల మాటలు దొంగే దొంగ అన్నట్లు బీసీ లపై సవతి ప్రేమ చూపిస్తున్నారని బీసీ వాదులు చర్చించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు గజ్జెల రాజశేఖర్ గౌడ్,ఐలయ్య యాదవ్,పసుల వెంకన్న, జ్యోతి,పుష్పలత,ప్రసాద్, వినయ్,వెంకన్న,రాములు, తిరుపతి,రమేష్,బాలరాజు,ముత్తక్క, విజయ్, జమాల్,భా స్కర్, మహేష్,స్వా మి,మల్లేశం,నరేందర్ రెడ్డి,వీరేశం పాల్గొన్నారు.




## ఫామ్ హౌస్ పై దాడి సిగ్గు చేటు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



బెజ్జంకి మండలం గుండారములో ఉన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్ హౌస్ పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం పిరికి పంద చర్య అని జడ్పీ వైస్ చైర్మన్ వేణు శనివారం పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇలాంటి గుండాలను పెంచి పోషించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.ఇలాగే చేస్తే ప్రజలు మిమ్మల్ని,మీ నాయకుల్ని ఊర్లలోకి రానివ్వరని హెచ్చరించారు.

## బీసీ బంద్ సిరిసిల్లలో విజయవంతం

డిపోలో నిలిచిపోయిన బస్సులు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



:బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో నిర్వహించిన బీసీ బంద్ శుక్రవారం విజయవంతంగా జరిగింది . సిరిసిల్లా పట్టణంలో బంద్ పిలుపుకు వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు, రవాణా సేవలు విస్తృత మద్దతు తెలిపాయి. ఉదయం నుండే దుకాణాలు, మార్కెట్లు, బ్యాంకులు మూసివేయబడ్డాయి. రోడ్లపై ఆర్టీసీ బస్సులు కనిపించకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దివాళీ ప్రయాణాలు వాయిదా పడగా ప్రజలు



తమ ప్రయాణాలను మార్చుకున్నారు.ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల మద్దతుబీసీ జేఏసీ పిలుపుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ వంటి పలు పార్టీలు, విద్యార్థి మరియు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాలని ఈ బంద్ ప్రధాన డిమాండ్‌గా నిలిచింది. ఈ బంద్ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్య , లక్షీ ్మనారాయణ, భాను , చొక్కాల రాము, టిఆర్ఎస్ నాయకులు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, గూడూరి ప్రవీణ్, మ్యాన రవి, శ్రీనివాస్ , బత్తుల రమేష్, ముషం రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ చేయూత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కందికట్కూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలకు హెల్పింగ్ హైండ్స్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారు శనివారం 80 వేల రూపాయల విలువగల వస్తువులను అందించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నిర్మల, జిల్లా సొసైటీ అధికారి రామకృష్ణ,మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్,మాజీ విద్యాధికారి బాలనాగచారీ అతిథుల చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో బద్దం అనూష,ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అనుమోజు రాజు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్ వాడి ఉపాధ్యాయురాలు మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని సిరికొండ గ్రామానికి చెందిన అంగన్ వాడి ఉపాధ్యాయురాలు గంద్ర ఉమారాణి(58)అనారోగ్యముతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు శనివారం పేర్కొన్నారు. మృతురాలు ఉమారాణి గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నట్లు తెలిపారు.కొద్ది రోజులుగా హైదరాబాద్ లోని ప్రయివేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధ రాత్రి తుది శ్వాస విడిచినట్లు పేర్కొన్నారు.మృతురాలు చాలా ఏండ్లుగా గ్రామములో చిన్నారులకు సేవలందించినట్లు గ్రామస్తులు తెలిపారు.అంగన్ వాడి ఉపాధ్యాయురాలు మృతి పట్ల శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి లక్షి ్మ రాజం,సిడిపివో ఉమారాణి,సూపర్ వైజర్ సూర్యకళ,తోటి ఉపాధ్యాయులు తమ సంతాపం వెలిబుచ్చారు. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరారు.మృతురాలుకు భర్త, కుమారుడు,కుమార్తె ఉన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ 9 షెడ్యూల్లో చేర్చాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

42 శాతం బి సి రిజర్వేషన్ 9 షెడ్యూలు చేర్చి చట్టబద్ధత కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. బీ సిల హక్కులు కల్పించేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని సీ ఏంరేవంత్ రెడ్డి చొరవ తీసుకొని, శాసన మండలి, శాసన సభలో ఏకగ్రీవంగా అన్ని పార్టీలు తీర్మానం చేశాయి అన్నారుబంద్ విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్షముగా పాల్గొన్నారు పేర్కొన్నారుబంద్ కు అన్ని వర్గాల వ్యాపారులు సహకరించారు.అన్ని రాజకీయ పార్టీలు బంద్ కు అనుకూలంగా స్పందించి బంద్ లో పాల్గొనడం రిజర్వేషన్ అమలుకు ఆమోదం తెలిపాయి అన్నారుకేంద్ర ప్రభుత్వం రాజకీయ కోణం లో చూడవద్దు అన్నారురిజర్వేషన్ అమలుకు చొరవ తీసుకొని 9వ షెడ్యూల్ లో చేర్చాలి అన్నారుజస్టిస్ ఈశ్వరయ్య,చిరంజీవి, జస్టిస్ చంద్ర కుమార్ సలహాలు తిసుకొని, రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టాలి అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పొలాస నందయ్య గుంటు జగదీశ్వర్ బండ శంకర్, కొత్త మోహన్ రాధా కిషన్ రావు మన్సూర్ దేవేందర్ రెడ్డిరమేష్ బాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల విజ్జయ్య గల 2025 అక్టోబర్ 9వ తేదీన పరమపదించారు. ఆయన సుశీలాత్మకుడు, సత్స్వభావి, సమాజ సేవ పట్ల అంకితభావంతో జీవించిన వ్యక్తి. స్వయంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రిగా, విజ్జయ్య గ్రామాభివృద్ధి, సామాజిక సౌహార్దత కోసం కృషి చేసినవారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ గంగాపూర్ గ్రామానికి వెళ్లి, కీర్తిశేషులు ఎర్రోళ్ల విజ్జయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ !!విజ్జయ్య గారు నిజమైన ప్రజాహితసేవకులు. ఆయన జీవితంలో చూపిన నిబద్ధత, సదాచారాలు యువతకు ఆదర్శప్రాయమైనవి. ఆయన మరణం మనందరికీ పెద్ద లోటు" అని తెలిపారు.గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బంధువులు మరియు గ్రామస్తులు ఈ సందర్భంగా పాల్గొని నివాళులు అర్పించారు.

## రామన్నపేటలో బంద్ సంపూర్ణం

రామన్నపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ మండలంలో సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి బీసీల ఉద్యమానికి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ అఖిలపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి దుకాణాలు బంద్ చేయించి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరంనిర్వహించారు. సత్యం తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి లో బీసీ బంద్ విజయవంతం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు తంగళ్ళపల్లి మండలములో శనివారం బంద్ విజయవంతమైంది.మండల కేంద్రములో వర్తక, వాణిజ్య వ్యాపారులు,హోటల్ యజమానులు ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలు స్వచ్ఛందగా బంద్ పాటించారు.అధికార పార్టీ నాయకులతో పాటు,ప్రతిపక్ష బి ఆర్ ఎస్,బిజెపి,కమ్యూనిస్ట్,పార్టీ నాయకులు,కార్యకర్తలు బంద్ లో పాల్గొన్నారు.42!! బీసీ లకు ఎన్నికల్లో రిజర్వేషన్ కేటాయించాలని అన్ని పార్టీలు ముక్త కంఠముతో మద్దతు పలికారు.అన్ని పార్టీలు సపోర్ట్ చేసినప్పుడు బంద్ ఎవరికీ వ్యతిరేఖంగా జరుగుతుందోనని మేధావులు చర్చించుకుంటున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న పోరాటం ఎవరిపై అనేది అర్థం కాని ప్రశ్న.నాయకుల మాటలు దొంగే దొంగ అన్నట్లు బీసీ లపై సవతి ప్రేమ చూపిస్తున్నారని బీసీ వాదులు చర్చించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు,బీసీ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి హక్కులను బిజెపి కాలరాస్తుంది



**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి పార్టీ బిసిల హక్కులు హరించేలా కుట్రలు చేస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జస్టిస్ ఫర్ బిసి బంద్ కార్యక్రమం లో భాగంగా బిసి బంద్ కు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. బిసిలకు రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బిసి ల హక్కులకై పోరాటం హక్కుల సాధన కోసం డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. బిసి సమాజంతో పాటు సబ్బండ వర్గాలన్నీ కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అధికారం కట్టబెట్టాయన్నారు. అధికారం లోకి రాగానే దేశంలో ఎక్కడ లేని విధంగా గతంలో మునుపెన్నడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రాష్ట్రం లో కులగనన చేపట్టారన్నారు. 56 శాతం ఉన్న బిసి కులాలకు రిజర్వేషన్ కల్పించాలనే సదుద్దేశ్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పనకు నిర్ణయించి, దాని అమలుకు కృషి చేసిందన్నారు. దీనిలో భాగంగా గత బీఆర్ఎస్ హయాంలో ఉన్న 50శాతం స్లాబ్ ను ఎత్తిన్యూ నిర్ణయం తీసుకుందని, 42శాతం బిల్లు కోసం గవర్నర్ కు రాష్ట్రపతి కు ఉభయ సభ్యల్లో తీర్మానం చేసి ఆమోదం కోసం పంపారాని గుర్తు చేశారు. బిల్లు ఆలస్యం అవడంతో జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నిర్వహణ కు కూడా ప్రభుత్వం ప్రయత్నం చేసిందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వ పెద్దలు వెళ్లి ధర్నా చేసి బిసి రిజర్వేషన్ల ఆకాంక్షను కేంద్రానికి చాటి చెప్పారన్నారు. మూడు పర్యాయలు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ గారు ఒక బిసి బిడ్డను అని చెప్పుకుంటూ, బిసిల ఆకాంక్షలపైనే నీళ్ల చల్లే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి ని స్వార్థ రాజకీయాలా కోసం పక్కన పెట్టారని ఆరోపించారు.

## పెన్షనర్ల బకాయిలు ఇప్పించేందుకు కృషి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బకాయిలు వచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

రేవా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు ఇప్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి నా వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. రేవా జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యులు జగిత్యాలలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి నీ కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పెన్షనర్ల సమస్యలు, ఇబ్బందులు తెలుసని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పాటుపడుతానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రేవా జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐల్నేని నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎన్నం రాంరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐల్నేని నరేందర్ రావు, ఎన్నం రాంరెడ్డిలు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జీపిఎఫ్, జీఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవినపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16 మంది పెన్షనర్లు చనిపోయారని, చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని దీనావస్థలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. బకాయిలు రాక పిల్లలకు పెళ్లిళ్ల చేయలేక, ఇల్లు కట్టుకోలేక, అనారోగ్యంతో బాధపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మామిడాల లక్ష్మీనారాయణ, రేవా నాయకులు జున్న దుబ్బయ్య, పైడిపల్లి సత్యనారాయణ రావు, మోర గోవర్ధన్, మదన్మోహన్రావు, దొడ్డ సత్యనారాయణ, బుర్ర గంగాధర్, ఎర్రోజుల చంద్రమోళి, చంద్రయ్య, వివేక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల వార్త

### అత్యవసర సమయాలలో వాహన దారులకు రక్షణ కవచం

**స్టిక్కర్ ఆవిష్కరించిన పట్టణ సిఐ కరుణాకర్**

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో నూతనంగా ప్రారంభించిన డాడీస్ రోడ్ క్యూ ఆర్ కోడ్ వెహికల్ స్టిక్కర్‌ను టూ టౌన్ పోలీస్ స్టేషన్లో పట్టణ సిఐ కరుణాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు క్యూఆర్ కోడ్ స్టిక్కర్ గురించి వివరిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ యాప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్, పర్వతం సతీష్, పర్వతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన ఇంచార్జి డిపిఆర్వో పి.నరేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమాచార ,పౌరసంబంధాల అధికారిగా పి నరేష్ ఇంచార్జి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

### దీపావళి పండుగ సందర్భంగా స్వీట్లు పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ పరిధిలోగల స్వయం సహాయక సంఘాల సీసీలకు, వివోఏలకు, బ్యాంకు మిత్ర సభ్యులకు, అదేవిధంగా బ్యాంక్ సిబ్బందికి దీపావళి పండగ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ శనివారం రోజున స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఆర్పిఓ గజానన్, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్ కుమార్, ఏపిఎం మల్లేశం, గోల్డ్ అప్రైజర్ ముమ్మడి స్వామి, సీసీలు వీరకుమార్, శ్రీనివాస్, కమల, స్వరూప, విఓఏలు, బ్యాంకు అనుబంధిత సభ్యులు పాల్గొన్నారు.

## డీపీఆర్వో నియామకం పట్ల టియుడబ్ల్యూజే హర్షం

జగిత్యాల, టౌన్ ప్రభాత వార్త:

గత కొంతకాలంగా జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండగా శనివారం జెడ్పి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ను నూతన డిపిఆర్ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 రోజుల క్రితం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఐజేయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, సంపూర్ణ చారి, ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ, కార్యవర్గ సభ్యురాలు పవిత్ర, సీనియర్ రిపోర్టర్ మదన్మోహన్, రాజు తదితరుల తో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి డిపిఆర్ఓ ను నియమించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పత్రికల ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదని, అదేవిధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు, ఇతర అధికారుల సమాచారం కూడా పాత్రికేయులకు సరైన సమయంలో చేరడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో కొత్త డి పి ఆర్ ఓ నియామకాన్ని చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు ఈ నియామకం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సత్సంగ కార్యక్రమం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



స్థానిక నిజామాబాద్ రోడ్‌లోని లక్ష్మి, గోదా, సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, అతి కొద్ది సమయంలో ప్రతి శనివారం జరిగే సత్సంగ కార్యక్రమం లో వందలాదిమంది మహిళలు, భక్తులు, పాల్గొని భజనలు చెప్పడం, శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా వెలుగొందుతున్నారు. భజనలు గోవింద నామాలు మహా హారతి అనంతరం భక్తులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు యాంసాని మహేష్, సుజాత, కోటగిరి శ్రవణ్ కుమార్, కళ, తౌటు రామచంద్రం, శ్రీదేవి, ఆలయ అర్చకులు భక్తులు మాతలు పాల్గొన్నారు.

## బీసీ బందులో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**ద్విచక్ర వాహనంపై పట్టణంలో ర్యాలీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బీసీ ఐకాస పిలుపుమేరకు శనివారం చేపట్టిన బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. పట్టణంలో బంద్ సక్సెస్ కోసం మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం, ఇందిరా భవన్ నుండి కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా బయలుదేరి ప్రముఖ కూడళ్లలో నిరసన కార్యక్రమంను నిర్వహించారు. అయితే జగిత్యాలలో ప్రశాంతంగా, స్వచ్ఛందంగా కొనసాగుతుంది. జగిత్యాల డిపోలో వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. దాంతో అత్యవసర పరిస్థితులకు వెళ్లే ప్రయాణికులు కొంత అసౌకర్యానికి గురయ్యారు. పట్టణంలోని దాదాపు అన్ని పెట్రోల్ బంకుల యజమానులు మూసివేసి బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దాంతో రహదారిపై రాకపోకలు స్తంభించాయి. కాగా జగిత్యాల జిల్లాలో కొనసాగుతున్న బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి..

# ఎక్స్ ప్లోరికలో దీపావళి వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ పట్టణం రేకుర్తి రాజశ్రీ కన్వెన్షన్స్ ప్రాంగణంలో ఎక్స్ ప్లోరిక పాఠశాల ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకుని "త్విష" (అంతర్గత వెలుగు) అనే పేరుతో అత్యంత వైభవంగా, అర్థవంతంగా వేడుకలను శనివారం నిర్వహించారు.చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా, విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా, దీపావళి ప్రాముఖ్యతను తెలిపే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ (ఆహార దుకాణాలు) మరియు క్రాఫ్ట్ స్టాల్స్ (చేతివృత్తుల దుకాణాలు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు గీసిన చిత్రాలతో కూడిన కళా ప్రదర్శన (ఆర్ట్ ఎగ్జిబిషన్) కూడా కార్యక్రమానికి అదనపు శోభను తెచ్చింది.ఈ ఫుడ్,క్రాఫ్ట్ స్టాల్స్ అమ్మకాల ద్వారా సేకరించిన మొత్తాన్ని అంధ పాఠశాల,అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు విరాళంగా అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఈ సందర్భంగా చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఇలాంటి పండుగ వేడుకల ద్వారా విద్యార్థులు సృజనాత్మకత, దాతృత్వం, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన ,రష్మిత, అనుకర్ రావు ,రాకేష్, ప్రాచి, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ శర్మిష్ఠ , తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి దిష్టిబొమ్మ దగ్ధం

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పెట్రోల్ పంపు వద్ద శనివారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మను మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై చేసిన అనుచిత వాక్యాలకు క్షమాపణ చెప్పాలని లేనిచో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రొద్దుటూరు సంజీవరెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరాజాన్సన్,ఎఎన్సిలలో ముందస్తు దీపావళి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




నగరంలోని కోర జాన్సన్,ఎఎన్ సి పాఠశాలల్లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు.దీపావళి పండుగని పురస్కరించుకొని పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి ముందుగా లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమకి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు విద్యార్థులు దీపావళి ప్రత్యేకతని తెలిపే నాటికలని,పాటలను ఉపన్యాసాలని ప్రదర్శించారు.అందులో బాగంగా యాజమాన్యం చిన్నారులతో దీపాలని వెలిగించి టపాసులతో పాఠశాల ప్రాంగణాన్ని కోలాహలంగా తీర్చి దిద్దారు. చైర్మన్ ,డైరెక్టర్లు మాట్లాడుతూ దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలన్నారు. లక్ష్మి దేవిని ఆరాధించే పండుగని అంధరు ఎంతో సంతోషంగా జరుపుకొని లక్ష్మి దేవి అనుగ్రహాన్ని పొందాలని విద్యార్థులకి తల్లితండ్రులకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు.

## టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలి

**-కమిషనర్ ప్రపుల్ దేశాయ్**

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో శనివారం సమీక్షా సమావేశం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్నిర్వహించారు.సమావేశంలో అనాథరైజ్డ్ బోర్డింగ్స్,ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు,కోర్టు కేసులు, ప్రభుత్వ స్థలాల డిమార్కేషన్ పెన్సింగ్, ప్రకటనల పన్నుల కలెక్షన్స్, యూసీ, డీటీఎఫ్ బిల్డింగ్ తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు.అధికారులకు పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్దీకరణ ప్రక్రియలో ఫీజు చెల్లించి షాట్ ఫాల్స్ ఉంటే అలాంటి దరఖాస్తుదారులు డాక్యుమెంట్స్ సమర్పించాలని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్దీకరణ ప్రక్రియలో ఎలాంటి టెక్నికల్ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి, దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ కు చెందిన ఖాళీ స్థలాలు, పార్కులు, కార్పోరేషన్ అసెట్స్, కార్పోరేషన్ మేయింటేన్ చేస్తున్న అసెట్స్, వార్డు ఆఫీసులు, నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్, డంపింగ్ యార్డుకు, మంచి నీటి రిజర్వాయర్లు, కమ్యూనిటి హాల్స్ , మార్కెట్లు తదితర ప్రాపర్టీలు ఏమున్నా ఫొటో గ్రాఫ్ తో డాక్యూమెంటేషన్ చేయాలని ఆదేశించారు. కోర్టు కేసుల్లో నగరపాలక సంస్థకు అనుకూలంగా తీర్పు వచ్చిన యూసీ భవనాలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్లు ఎక్రోజ్ మెంట్ అయిన భవనాలను డిమాలుషన్ కు సిద్దం చేయాలని ఆదేశించారు. డివిజన్ వారిగా రిపోర్టు తయారు చేయాలన్నారు.గుర్తించిన అనాథరైజ్డ్ హోర్డింగ్స్ ఉన్న ఏజెన్సీ లకు నోటీసులు ఇవ్వాలన్నారు.అంతే కాకుండా ప్రకటనల బోర్డులకు సంబంధించిన పన్నులు కట్టని ఏజెన్సీలకి నోటీసులు ఇవ్వాలని అన్నారు.ప్రకటనల బోర్డులకు సంబంధించిన బకాయి పన్నులను వసూలు చేయాలన్నారు.

## ఎంపీడీవోకు శుభాకాంక్షల వెల్లువ

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నూతన మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ మల్హోత్రా ను యంపిఓ సురేందర్ ఆధ్వర్యంలో కారోబార్లు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బుడిగే అంజయ్య, ఉపాధ్యక్షులు పప్పు శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, అశోద సురేష్, పాటకుల అంజయ్య, తుంగ భాస్కర్, కనక రమేష్, వడ్లకొండ అంజయ్య గంగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

## తిమ్మాపూర్‌లో బీసీ బందు విజయవంతం

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంపూర్ణ బంద్ విజయవంతం అయింది.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేవరకు తాము పోరాటం ఆపేది లేదని నాయకులు స్పష్టం చేశారు.బందుకు కాంగ్రెస్,బీ ఆర్ఎస్, బీజేపీ, సీపీఐ,తో పాటు వివిధ కుల సంఘాల నేతలు మద్దతు తెలిపారు.వ్యాపారులు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేశారు.బంద్ ప్రశాంతంగా జరిగింది.

## శంకరపట్నంలో బీసీ బంద్ సంపూర్ణం

శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుకు బంద్ నిర్వహించారు. బంద్ నేపథ్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో బీసీ జేఏసీ నేతలు కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు కరీంనగర్ వరంగల్ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఉదయం హోటల్స్ వర్తకం షాపులు, పెట్రోల్ పంపు అన్ని పార్టీల నాయకుల మద్దతుతో బంధు సంపూర్ణంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పార్టీల నాయకులు మాట్లాడుతూ.. చట్టబద్ధత లేని జీవోలతో కాంగ్రెస్ పార్టీ బీసీ లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూ కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అమలుకు సాధ్యం కాని హామీలతో బీసీ లను ప్రలోభ పెడుతూ మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు విని నమ్మే స్థితిలో బీసీ సమాజం లేదని హెచ్చరించారు. జీవో నెంబర్ 9 కు చట్టబద్ధత కల్పించి కేంద్రంలో ఉన్న భాజపా ను ఒప్పించి, మెప్పించి మా రిజర్వేషన్లు మాకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇది ఒక్క స్థానిక సంస్థల వరకే పరిమితం కాకుండా చట్టసభల్లో కూడా బీసీ కులాల వాట తేల్చి రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అలాగే విద్యా ఉద్యోగ వ్యవస్థలో కూడా మా వాటా మాకు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు బీసీ నాయకులు పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రాకర్స్ దుకాణంను ప్రారంభించిన ఎమ్మెల్యే

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని కేంద్రంలో కరీంనగర్ వరంగల్ రహదారిలో శనివారం క్రాకర్స్ దుకాణమును ప్రారంభించిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోపం ఎన్ని బసవయ్య హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తనకు ప్రభాకర్ భూపతి అంజనేయులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో బంద్ విజయవంతం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:





రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్ల బిల్లు అమలు కై డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అఖిలపక్ష జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల పిలుపుతో బంద్ విజయవంతం అయింది. హుజురాబాద్ పట్టణంలోని అఖిలపక్షాల రాజకీయ నేతలు, మహిళ కాంగ్రెస్ నేతలు ఉదయం 4 గంటల నుండే హుజురాబాద్ ఆర్టీసి డిపో ముందు బైఠాయించి ఒక్క బస్సు కూడా బయటకు వెళ్ళకుండా అడ్డుకున్నారు. దీనితో ఆర్టీసి బస్సులు, ప్రైవేట్ వాహనాలు రోడ్ల పైకి రాలేదు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నేతలు మోటార్ సైకిళ్ళ పై తిరుగుతూ గుంపులుగుంపులుగా ర్యాలీలుగా వెళ్తూ షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్ళు, సినిమా హాళ్ళు, పెట్రోల్ బంక్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను సంపూర్ణంగా బంద్ చేయించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మికుంట రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్ సెంటర్లలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా, హుజురాబాద్ పట్టణంలో ఆర్టీసి బస్టాండ్, అంబేద్కర్ చౌక్ వద్ద పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. బస్సులు రోడ్ల పైకి రాకపోవడంతో వరంగల్, కరీంనగర్ జిల్లా కేంద్రాలకు వెళ్ళే బస్సులు రోడ్ల పైకి రాకపోవడంతో ఆర్టీసి ప్రయాణ ప్రాంగణం బస్సులు లేక, ప్రయాణికులు లేక బోసిపోయింది. అలాగే సబ్ డివిజన్ లోని ఇతర మండలాల పరిధిలో బిసి ల బంద్ కనివిని ఎరుగని రీతిలో జరిగింది. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ నేతలు సుంకరి రమేష్, దేశిని కోటి, సాయిని రవి, పొనగంటి మల్లయ్య, పూదరి శివ, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్యలు ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ వ్యాపార, వాణిజ్య సంస్థలను బంద్ చేయించగా బిఆర్ఎస్ పార్టీ తరపున జిల్లా కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, ఏఖూసి శ్రీనివాస్, ఇల్లందకుంటలో పెద్ది కుమార్, హుజురాబాద్ లో బిసి సంఘాల నాయకులు, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు.

# బిసి బంద్ విజయవంతం

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో 42శాతం రిజర్వేషన్ ను ఏకగ్రీవంగా ఆమోదించినప్పటికీ, రిజర్వేషన్లు 50 శాతం మించి ఇవ్వకూడదని సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం వీణవంక మండల కేంద్రంతో పాటు చల్లూరు లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, డిఎస్పి పార్టీల బిసి నేతలు బంద్ లో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణ సముదాయాలను మూసి వేయించారు. అంతేకాకుండా కరీంనగర్ నుండి జమ్మికుంట వెళ్ళాల్సిన బస్‌లు రాకపోవడంతో రవాణా సౌకర్యం స్తంభించిపోయింది. కాగా ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ విజయవంతమైంది.

-- బంద్ ను బేఖాతర్ చేసిన మద్యం దుకాణాలు...




వీణవంక మండల కేంద్రంతో పాటు చల్లూరులోని మద్యం దుకాణాలను బిసి సంఘాల నేతలు మూసివేయించినప్పటికి తిరిగి కొనసాగించారు. దీంతో షాపుల నిర్వాహకులు బంద్ ను బేఖాతర్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నాల ఐలయ్య, సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ సునీల్, తాళ్ళపల్లి మహేష్, బత్తిని నరేష్, నర్సింహా రాజు, ఉడుత కుమార్, పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, మధుసూదన్, లక్ష్మణ్, ఆజాస్, నవీన్, సదానందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో బిసి బంద్ కు అపూర్వ స్పందన

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రంలో బిసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బిసి బంద్ విజయవంతమైంది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఈ బంద్ ను చేపట్టారు. ఉదయం నుంచే బంద్ కు స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. పాఠశాలను, కాలేజీలు పెట్రోల్ బంకులు, కిరాణా షాపులు, హోటళ్లు, మార్కెట్లు మూతపడ్డాయి. వాహనాల రాకపోకలు స్తంభించింది. బంద్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమలాపూర్ పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. ప్రధాన రహదారి కూడళ్ల వద్ద పోలీసులు మోహరించారు. బిసి సంఘాల జేఏసీ నాయకులు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లపై అవగాహన కల్పించాలని కోరారు. బంద్ కు వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. బిసిలకు న్యాయం జరగాలని వారు కోరారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ కమలాపూర్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ నేతృత్వంలో రాష్ట్ర బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బంద్ కు సంఘీభావం తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.






# సెల్ ఫోన్ అందజేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లికి చెందిన రాయనవేణి సాగర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను వీణవంక పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసుకుని శనివారం బాధితునికి ఎస్ఐ ఆవుల తిరుపతి అందించారు. రాయనవేణి సాగర్ 23 మే 2025 రోజున సెల్ ఫోన్ ను పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ రఘుపతి సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రాయనవేణి సాగర్ కు ఎస్ఐ అప్పగించారు.

# 108 తో సత్వర సేవలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదాల తో పాటు ఎలాంటి విపత్కర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి 108 ద్వారా సత్వర సేవలు అందుతాయని 108 అంబులెన్స్ ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ లో 108 వాహనాల సిబ్బంది సేవలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ లోని 108 వాహన సిబ్బంది సేవలను, రికార్డులను ఆయన పరిశీలించారు. వారి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ సయ్యద్ ఇమ్రాన్, ఈఎంటి అజీముద్దీన్, పైలట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:




కమలాపూర్ మండలంలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిసైడింగ్ ఆఫీసర్ గా, డిఆర్డిఓ శ్రీను హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, రికార్డుల నిర్వహణ పై సోషల్ ఆడిట్ నివేదికలు సమర్పించారు. గత పది రోజులుగా అన్ని గ్రామాల్లో తనిఖీ చేసిన సోషల్ ఆడిట్ పని నివేదికలు గ్రామాల వారిగా అంశాల వారిగా చదివి వినిపించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, కొలతలు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ప్రతి పనికి సంబంధించిన వివరాలు గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డ్ లో పెట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామాల్లో చేపట్టిన ప్లాంటేషన్లు, నర్సరీలలో 85 కంటే ఎక్కువ మొక్కలు బ్రతికి ఉండాలని డిఆర్డిఓ శ్రీను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాబు, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి, డివిఓ నరసింహా రెడ్డి, ఎస్పూనిఓ పుష్పలత, డిటిసి శ్రీధర్, సిసి పున్నమి చందర్, ఎస్ఆర్పి రంజిత్, సీనియర్ డిఆర్పిఎస్ కళ్యాణ్, శంకర్, డిఆర్పిఎస్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో బిసి బంద్ విజయవంతం

-నిరసనలతో హోరెత్తిన జిల్లా కేంద్రం
-సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నం
-అడ్డుకున్న పోలీసులు బిజెపి నేతలు, పోలీసుల మధ్య తోపులాట
-రాజీవ్ రహదారిపై బిఆర్ఎస్, ప్రజా సంఘాల నిరసనలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:







బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల జెఎసి ఇచ్చిన తెలంగాణ బంద్ పెద్దపల్లిలో విజయవంతం అయ్యింది. విద్యా సంస్థలు, వ్యాపార కేంద్రాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం పార్టీలు బంద్‌కు మద్దతు తెలియజేస్తూ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌తో నిరసనలకు దిగారు. బిజెపి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు నాయకులు యత్నించగా, పోలీసులు దాన్ని భగ్నం చేశారు. ఈ క్రమంలో బిజెపి నాయకులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. అంతేగాకుండా బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో సుమారు 500 బైకులతో ర్యాలీ నిర్వహించి, పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరసనలను చేపట్టారు. బిసి సంఘాల జెఎసి బంద్ పిలుపుతో పెద్దపల్లి జిల్లా కేంద్రం నిరసనలతో హోరెత్తింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను అమలు చేయకుండా కుటిల రాజకీయాలు చేస్తూ బిసి బిడ్డలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెడుతారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపి ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందని, ఓవైపు రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డు పడుతూ మరోవైపు రాష్ట్రంలో బిజెపి బిసి బంద్‌కు మద్దతు తెలపడం సిగ్గుచేటన్నారు. కుట్రలు మాని బిసి రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉప్పు రాజ్‌కుమార్, మార్కు లక్ష్మణ్, గంట రాములు, వంగల తిరుపతి రెడ్డి, కొయ్యడ సతీష్ గౌడ్, సయ్యద్ మోబినోద్దీన్, లైసెట్టి భిక్షపతి, పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, సయ్యద్ జావిద్, వెన్నం రవీందర్, చీకటి పోశాలు, ముత్యం లక్ష్మణ్ గౌడ్, సిపిఐ నాయకులు ఎర్రవెల్లి ముత్యం రావు, కల్లెపల్లి అశోక్, సీపల్లి రవీందర్, పూసాల రమేష్, బిజెపి నాయకులు శీలారపు పర్వతాలు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, పర్శా సమయ్య యాదవ్,కావేటి రాజగోపాల్ రావు, తంగెడ రాజేశ్వర్ రావు, ఉప్పు కిరణ్, బెజ్జంకి దిలీప్, ఛత్రపతి శివాజీ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## బిసి రిజర్వేషన్లతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేస్తుందని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిసి జెఎసి ఇచ్చిన బంద్ పిలుపునకు మద్దతు తెలియజేస్తూ యైటింక్లయిన్‌కాలనీలోని విద్యా సంస్థలు, వ్యాపార కేంద్రాలను శనివారం మూసివేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూనే మళ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులే కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండి పడ్డారు. చట్టబద్దత లేకుండానే రిజర్వేషన్లు ప్రకటించి, స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్లు విడుదల చేయటం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. బిసిలకు న్యాయం జరిగేంత వరకు బిసిలకు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఆకుల శశికుమార్, మేడి సదానందం, మూకిరి రాజు, బుర్ర ముత్యాలు, ముక్కెర మొగిలి, గుడెల్లి రాంచందర్, కటకం సతీష్, ఆకుల కుమార్ గౌడ్, కుమార్ నాయక్, అనిల్ కుమార్, దాసరి బాలరాజు, మండ సాయి ప్రణీత్, అఖిల్ గౌడ్, అంకం కుమార్, ఒరుగంటి శంకర్, చొప్పరి లక్ష్మణ్, తమ్మనవేన కుమార్, నిమ్మల రవికుమార్, చెన్నూరి మధు తదితరులున్నారు.

# రామగుండంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
-రూ.193.75లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ట్రాన్స్ ఫర్ డ్యూటీ నిధులు రూ.193.75లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డ్రైనేజీ పనులు మార్కండేయ కాలనీ, సాధనా నగర్, కృష్ణ టెంపుల్, గాంధీ నగర్, వినాయక నగర్, బాపూజీ నగర్, తిలక్ నగర్, అంబేద్కర్ నగర్, ఏరియా పురుషోత్తం నగర్, విఠల్ నగర్, చంద్రశేఖర్ నగర్, ఇందిరా నగర్ తదితర ప్రాంతాల్లో



చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ, కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామితోపాటు మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు

జిల్లా కోర్టులో సిపిఆర్‌పై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్)పై శనివారం అవగాహన నిర్వహించారు. రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోనిక ముఖ్య వక్తగా పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్రేషన్ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ మాట్లాడుతూ జీవన శైలిలో మార్పులు తెచ్చుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలని, ఉప్పు వాడకాన్ని తగ్గించాలని, అధిక బరువు నియంత్రణలో పెట్టు కోవాలని సూచించారు. ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలని, నాడి పని చేయడం లేదు అని గమనించిన వెంటనే 108కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చని, ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కె.సునీత మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్లు ఈ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుందని, ఎవరికైనా గుండె ఆగిన సందర్భంలో స్వరిత సమయంలో స్పందించి సిపిఆర్ చేసి ప్రాణాలను రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ కె.స్వప్న రాణి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, డాక్టర్ మమత, న్యాయవాదులు, జిల్లా న్యాయ స్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బీసీ బంద్

ఓదెల, ప్రభాత వార్త:

తెలంగాణ బీసీ జేఏసీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో వాణిజ్య వ్యాపార సంస్థలు, కాలేజీలు, పాఠశాలలు ,బ్యాంకులు,వివిధ షాపులు బందు చేశారు కొలనూర్ రైల్వే గేటు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి అలాగే గుండేటి ఐలయ్య యాదవ్ లు మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థలలో 42!! రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి జీవో నంబర్ 9 తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి బీ.సీలకు న్యాయం చేయాలని ఎంతో కృషి చేశారని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కూడా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు అని తెలంగాణ నుండి 8 మంది ఎంపీలతో పాటు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో విఫలం అయ్యారని బీసీలకు 42శాతం అమలు కాకపోవడం వలన ఈరోజు బిసి



సంఘాల జేఏసీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఓదెల మండలంలో అందరి సహకారంతో బంధు విజయవంతం అయ్యిందని వారన్నారుఈ కార్యక్రమంలో ఓదెలలో మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, రావర్తి మల్లేష్, పెరిక సంఘం అధ్యక్షులు కానుగంటి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రాయమల్లు, అల్లం సతీష్, మార్క సతీష్, మీనుగు సంతోష్, రాచర్ల రాకేష్, అప్పని తిరుపతి, కొలనూరులో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైర్ రవి గౌడ్,జంగం కొమురయ్య ,గాజుల శివశంకర్, తుమ్మల బాబు,మద్యల రామకృష్ణ, ఆసరి ఎర్రయ్య,తొట్ల ఉదయ్, మాటూరి ఎల్లయ్య,తుమ్మల సదయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సెంటర్‌లో సిపిఎం నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో శనివారం నిరసన వ్యక్తం చేశారు. బిసిలకు 4శాతం రిజర్వేషన్లకు రాష్ట్రంలో మద్దతు ఇచ్చి, కేంద్రంలో అడ్డుపడుతున్నదని ఆరోపిస్తూ బిజెపి ద్వంద వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం బిసిల పట్ల దొంగ నాటకాలు ఆడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.భిక్షపతి, ఏరియా కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, ఎ.నర్సింగరావు, టి.రవీందర్, అక్కపాక శంకర్, టి.లక్ష్మయ్య, పి.సునీత, అశోక్, రాజు, పురుషోత్తం, రఘుపతి తదితరులున్నారు.

# డిక్లరేషన్, రిజర్వేషన్‌ల పేరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

చెల్లని జీవోలతో బీసీలతో చెలగాటం
రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యం
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**గంగాధర,ప్రభాత వార్త:** బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర బీసీ జేఏసీ శనివారం రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వగా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు,చొప్పదండి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది.గంగాధర మండలం కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమం నిర్వహించగా, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ...రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ కులగణన మొదలు ఇటీవల జీవోజారీ వరకూ నిబంధనలకు తిలోదకాలిస్తూ అడ్డదిడ్డంగా తీసుకున్న నిర్ణయాలు, జారీచేసిన మార్గదర్శకాల ఫలితంగానే కోర్టులో అవి నిలబడలేని పరిస్థితి నెలకొన్నదని, స్టే విధించే సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు సంధించిన ప్రశ్నలే అందుకు నిదర్శనం అని అయన అన్నారు.బీసీలకు 42!! రిజర్వేషన్లను, రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరాల్సిందేనని అయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టేసిన నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్, తీరుపై బీసీలు రగిలిపోతున్నారని, రిజర్వేషన్ల అమలు విషయంలో సర్కారు అపసవ్య ధోరణిలో వెళ్తున్నదని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధ అమలుకు ఎలాంటి ప్రయత్నం చేయకుండా, బీసీలను మోసగించేందుకే జీవోల పేరిట కాలయాపన చేస్తూ వంచిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ నేపథ్యంలో శనివారం చేపట్టనున్న బీసీ బంద్‌కు, సమాయత్తం అవుతున్నారు.బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు ముందుకు కదులుతున్నారని,రిజర్వేషన్ల అమలుకు చట్టబద్ధతపై గతంలో మా పార్టీ ఇచ్చిన సూచనలను కాంగ్రెస్ సర్కార్ పెడచెవిన పెట్టిందని ధ్వజమెత్తారు. రిజర్వేషన్ల అంశంపై జీవో వల్ల లాభంలేదని సుప్రీంకోర్టు తీర్పుతో క్లారిటీ వచ్చిందని, చట్టబద్ధతతోనే అమలు సాధ్యమని తేలిందని అన్నారు.రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమని అన్నారు.

# అనాథ బాలునికి అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఆర్థిక సహాయం అందజేత భవిష్యత్తులో ఆదుకుంటానని హామీ కలెక్టర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరోసారి మానవత్వాన్ని చాటుకొని నియోజకవర్గంలోని ప్రజల అభిమానాన్ని చురగొన్నారు ఈ మేరకు చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ సాద్విన్ తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన కథనాలకు ఆయన స్పందించారు కంట కన్నీరు పెట్టారు ఆ బాలునికి నేనున్నానని భరోసా కల్పించారు ఈ మేరకు రాగంపేటలోని మృతుని కుటుంబాన్ని సందర్శించి సానుభూతిని వ్యక్తం చేసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు ఈ సందర్భంగా తక్షణ అవసరాల నిమిత్తం 20000 ఆర్థిక సహాయాన్ని అందించారు భవిష్యత్తులో తాను భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు వెంటనే జిల్లా కలెక్టర్ పమేలాసత్పతితో ఫోన్లో మాట్లాడి బాలుడికి కావలసిన అవసరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు బాలుని అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ ఆకుల సతీష్ కుందేళ్ళ బాలకృష్ణ కదారి శంకర్ కనమర్ల రాజశేఖర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న పీఠాధిపతులు

మల్యాల, ప్రభాతవార్త



సనాతన ధర్మాన్ని కాపాడమే లక్ష్యంగా ఆలయాల పరిరక్షణ కోసం దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ విశ్వ మానవ ధర్మ ప్రచార్ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బంతిపూలు దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ మహామండలేశ్వర్ డాక్టర్ మోహన్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్ లు తెలిపారు, శనివారం మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంను సంద ర్శించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు దేవాలయ ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులతో వేదమంత్రాలు నడుమ ఘన స్వాగతం పలికారు, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామివారిని వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మం అంటేనే శాశ్వతమైన గాని ఇది కాలాతీతమైనదని సత్యాన్ని ప్రతిబింబిస్తుందని విషయం యొక్క ఉనికి ఇది మూలమని పేర్కొన్నారు, విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ఇప్పటికే పని దేవాలయాల్లో ధర్మ పరిరక్షణ కోసం అనేక ధర్మసేవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు, ప్రతి ఒక్కరూ తమ గ్రామాలలో పురాతన ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలని, పురాతన ఆలయాలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా పీఠాధిపతులకు ఆలయం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించగా కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ప్రధానార్చకులు రామకృష్ణ, రఘు, స్థానాచార్యులు కపిందర్ స్వామి ,ఉపప్రధాన అర్చకులు చిరంజీవి, ఆలయ పర్యవేక్షకుల సునీల్ కుమార్ ,చంద్రశేఖర్ పాల్గొన్నారు

# అనాథ విద్యార్థికి ఉపాధ్యాయులు విద్యార్థుల చేయూత

చొప్పదండి, ప్రభాతవార్త,

మండల పరిధిలోని ఆర్నీ కొండ గ్రామానికి చెందిన దీకొండ సాద్విన్ తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారడంతో పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు గత కొద్ది రోజుల కిందట దీకొండ అశోకు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య గత మూడు సంవత్సరాల కిందటనే మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో దీకొండ సాద్విన్ అనాథ కావడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యా యులు సంయుక్తంగా కలిసి 12,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా భవిష్యత్తులో కూడా తోడుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినకర్ ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి గంగేశం శ్రీనివాస్ నరసయ్య రజియోద్దీన్ రాజకుమార్ యుగంధర్ శంకరయ్య వీరేశం తదితరులు పాల్గొన్నారు






# వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంకు అనుమతులు

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జువ్వాడి చొక్కారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అనుమతులను మంజూరు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ తెలిపారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి చొప్పదండి మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి అనుమతులు మంజూరు చేయాలని రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొనడంతో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అనుమతులను మంజూరు చేశారని తెలిపారు ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు పాలకవర్గం కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

# తల్లి జ్ఞాపకార్థం భూమి వితరణగా అందించిన తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త ,



కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తన స్వగ్రామం కొలిమికుంట లో గలసొంత భూమి సర్వే నంబర్ 276 బి లో ఒక గుంట భూమిని తన తల్లి కీర్తిశేషు తాళ్లపల్లి జనమ్మ జ్ఞాపకార్థం కొలిమికుంట గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘానికి వితరణగా అందజేశారు గ్రామ గౌడ సంఘ సభ్యులు సంఘ భవనం కోసం తన సొంత భూమి ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడినారు.ఇందుకు గాను గ్రామ గౌడ సంఘం సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించినారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపినారు.

# చొప్పదండిలో బంద్ విజయవంతం

చొప్పదండి ప్రభాతవార్త,



బిసి రిజర్వేషన్లను 42 శాతం కల్పించాలని లక్ష్యంతో నిర్వహించిన బంద్ చొప్పదండిలో విజయవంతం అయ్యింది ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నేతలు పాల్గొని బందును విజయవంతం చేశారు ఈ సందర్భంగా పలు వ్యాపార సముదాయాలను వాణిజ్య సముదాలను మూసివేశారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు

# బీసీలను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ

## బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్

రుద్రంగి ప్రభాతవార్త:

బీసీ సంఘాలు,బీసీ జేఏసీ ,బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో బీసీ బంద్ చేయగా,స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు,విద్య సంస్థలు,కళాశాల లు బంద్ పాటించి మద్దతు తెలిపారని అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అమలు సాధ్యం కాని 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ 42శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీ లను మోసం చేసిందని, జీవో 9 తో చట్ట బద్ధత కాదు అని తెలిసిన బీసీ లను మోసం చేయటానికే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని, బీసీ ల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే దానికి చట్ట బద్ధత కల్పించి 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి అని,కోర్ట్ లో ఆగిపోయిన రిజర్వేషన్లకు బీజేపీ పార్టీ మీద బద్నాం చేస్తే ఊరుకునేది లేదు. కేంద్రంలో పార్లమెంట్ లో ఆమోదం పొందాలి అంటే బీజేపీ మద్దతు ఇవ్వాలని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పలేదని అలాగే కామారెడ్డి డిక్లరేషన్ లో జ్యోతి రావు పూలే పేరుమీద బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి 20వేల కోట్లు 5 సంవత్సరాలకు 1 లక్ష కోట్లు కేటాయిస్తాం అని చెప్పి మోసం



చేసిందని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ లో ప్రవేశ పెట్టిన బీసీ లకు కేటాయించే నిధులు కేవలం పేజు బకాయిలకే సరిపోతాయని అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవన్‌నీ నిర్మిస్తాం అని చెప్పి మోసం చేసిందని అన్నారు.బీసీ ల పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తుందని ఇచ్చిన హామీ లను అమలు చేయలేక అధికారంలో ఉండి చేతకాక బంద్ లో పాల్గొని బీసీ లను మోసం చేసే అతి పెద్ద కుట్ర దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్, బోయినీ రాజు, పెద్ది శ్రవణ్,గడ్డం రవీందర్,మీసాల రవీందర్,గడ్డం గణేష్,గసికంటి వెంకటి, మ్యకల శ్రీకర్, కముటం గణేష్, గోపరవేణి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త

## వివాహ వేడుకలో చల్మెడ

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కమ్మరిపేట తండాకు చెందిన మాజీ సర్పంచ్ సూర్యానాయక్ గ కుమారుడి వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. శనివారం జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, ప్రభాకర్ రావు, ప్రతాప్ రెడ్డి, రాములు నాయక్, మంతెన సంతోష్, మహేందర్, గొప్పు పర్శ రాములు, గంగాధర్, జగన్ నాయక్, తిరుపతి నాయక్, శివతేజరావు, సాయి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# సాంకేతికత వ్యవసాయానికి భవిష్యత్

## నాగారంలో వ్యవసాయ విద్యార్థులు క్షేత్ర స్థాయి పర్యటన

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



సాంకేతికతతో పాటు ఆధునిక పద్ధతులను అవలంబించి నప్పుడే వ్యవసాయానికి భవిష్యత్తు ఉంటుందని సిరిసిల్ల అగ్రికల్చర్ కాలేజ్ విద్యార్థులు సూచించారు. శనివారం మండలంలోని నాగారం గ్రామం లో రైతులకు వ్యవసాయం లో ఆధునిక పద్ధతుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతులకు పలు అంశాల పై సూచనలు చేశారు. వాతావరణ కేంద్రం, ట్రాక్టర్ పరికరాల వినియోగం, వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. వాతావరణ మార్పులు, పురుగుల దాడులు వంటి అంశాలు పంటలపై చూపే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, సరైన చర్యలు తీసుకోవడం ద్వారా రైతులకు ఆర్థిక నష్టాలను నివారించవచ్చన్నారు. వాతావరణ ఉష్ణోగ్రత, వర్షపాతం, గాలివేగం వంటి వివరాలు సేకరించి, వాటి ఆధారంగా విత్తనాలు వేయడం, నీటిపారుదల, ఎరువుల వాడకం వంటి చర్యలను సమయానికి చేపట్టడం ద్వారా దిగుబడి పెరుగు తుందన్నారు.ట్రాక్టర్ వినియోగంతో పంటలకు హానికరమైన పురుగులను ముందుగానే గుర్తించి నియంత్రించడం ద్వారా పంటనష్టం తగ్గించుకోవచ్చని, మందుల ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డా. సంపత్ కుమార్, డా. విలాకర్, అగ్రాట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దుంపేటి నాగరాజ్, మేకల ప్రకాష్, బొమ్మన కిషన్ రావు,బాస రామచంద్రం, మేకల స్వామి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో బిసి బంద్ విజయవంతం

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో బీసీ రిజర్వేషన్ల మద్దతుగా వినియోగించిన బంద్ విజయవంతంగా జరిగింది. ఈ బంద్ బీసీ సంఘాల జేఏసీ అఖిలపక్షం ఆధ్వర్యంలో సంస్థాపక చర్యగా 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించారు. కోనరావుపేట మండలం తో పాటు అన్ని గ్రామాలల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆర్టీసీ బస్సులు, హోటల్స్, వ్యాపార సంస్థలు మూసివేయడం ద్వారా బంద్ సఫలీకృతం అయ్యింది.బంద్‌కు కాంగ్రెస్,సిపిఎం,బీఆర్ఎస్ బీసీ సంఘాలు పూర్తిగా మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు.బీజేపీ ఎంపీలు ఇక్కడ సై అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక "నై" అంటున్నారని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య బి ఆర్ స్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి , ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,సిపిఎం జిల్లా నాయకులు ఎగమాంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల,కాంగ్రెస్ పార్టీ నాయకులు చందనగిరి గోపాల్, గొట్టె రుక్మిణి,మండల బి ఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న శ్రీ.శ్రీ.శ్రీ దత్తగిరి మహారాజ్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని బర్దిపూర్ (సంగారెడ్డిజిల్లా)కు చెందిన శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామివారి దర్శనం అనంతరం కల్యాణ మండపంలో స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని ఆలయ అధికారులు మహారాజ్‌కు అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాహణ అధికారి జి.అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఉద్యోగులున్నారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బిసి సంఘాలు బంద్‌కు మద్దతుగా వేములవాడలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సు డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశ పెట్టి చట్టరూపకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బంద్ పిలుపునకు సహకరించిన అన్ని వర్గాల వ్యాపారస్తులకు, ప్రజలకు సిపిఎం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగమాటి ఎల్లారెడ్డి, ముక్తికాంత అశోక్, గురిజల శ్రీధర్, రామంచ అశోక్, చిలుక బాబు, కదారి శివ, పరశురాములు తదితరులున్నారు.



## చందుర్తిలో బంద్ విజయవంతం

చందుర్తి, అక్టోబరు18 : ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం చందుర్తి మండలం లో బంద్ విజయవంతమయింది. అన్ని పార్టీ శ్రేణులు, సంఘాల నాయకులు జేఏసీగా ఏర్పడి బంద్‌కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, వాణిజ్య, అన్ని వర్గాలు బంద్‌కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిప్పని శ్రీనివాస్, చిలుక పెంటయ్య, ఈర్లపల్లి రాజు, పులి సత్తయ్య, మ్యాకల పరశురాములు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ల, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. బందు సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## బిజెపి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో బంద్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి జెఏసి ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా బిజెపి పార్టీ మద్దతు తెలియజేస్తూ గోదావరిఖనిలో బంద్ చేపట్టారు. బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో వ్యాపార కేంద్రాలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మునుకుల భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్, జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, జనగామ మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అవర్ణ, నాయకులు బోడకుంట సుభాష్, బండారి శ్యామ్, అందే రాజ్ కుమార్, బుంగ మహేష్, మెరుగు శ్రీనివాస్, జక్కుల పద్మ ప్రవీణ్, బియ్యాల మహేందర్, శివరామకృష్ణ, మామిడి వీరేశం, మాడ ప్రభాకర్ రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస్, హర్ష, అభి, బాలు, కుమారు, దండు పవన్ తదితరులున్నారు.



# బీసీ రిజర్వేషన్ అమలు కాకుంటే మరో తెలంగాణ ఉద్యమమే

### -బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు
### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్దితో బీసీ రిజర్వేషన్‌లు తీసుకువచ్చి బీసీల చేతుల్లో పెట్టాలని లేకుంటే మరో తెలంగాణ ఉద్యమంలా మారుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు శనివారం మంథనిలో చేపట్టిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రధాన చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు, అనంతరం వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బంద్‌లో పాల్గొన్న వారితో కలిసి సహపంక్తి బోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మేమెంతో మాకంత అని మహాత్మాజ్యోతీరావు పూలే సంకల్పించారని, పూలేను అర్థం చేసుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగం అందించారన్నారు. అయితే పూలే, అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగానే అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వారిని అర్థం చేసుకున్న నాడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు రోడ్డు మీదకు వచ్చి బంద్ మద్దతు తెలుపడం సంతోషకరమన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనకపోతే తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతామని ప్రతి ఒక్కరు ఉద్యమంలో ముందుకు వచ్చారని, అదే తరహాలో ఈనాడు బంద్‌కు సహకారిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నాయకులు బీసీ బంద్‌లో పాల్గొంటే అసలు రిజర్వేషన్‌లు ఎవరు అమలు చేయాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంఘాల ఏర్పడిన జేఏసీ ఎవరో ఒకరిపై గురి పెట్టకపోతే అయోమయపరిస్థితులకు దారి తీస్తుందని ఆయన వాపోయారు. తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామో అదే రీతిలో బీసీ రిజర్వేషన్‌లు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంఘాల పిలుపుమేరకు నియోజకవర్గంలో బంద్‌కు సహకరించిన వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, మేధావులకు ఆయన ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్, పిల్లి సత్తయ్య, పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు, రాజు గౌడ్, ఆరేపల్లి కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.




## బీసీ సంఘాల బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

మంథని ప్రభాతవార్త :



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక ఎన్నికల్లో అమలు చేయాలని బీసీ సంఘాలు చేస్తున్న బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిలిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీసీలకు మద్దతుగా ఆందోళన నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందన రాలేదని అన్నారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న,ఆయిలీ శ్రీనివాస్, శశిభూషణ్ కాచే, కొత్త శ్రీనివాస్, కిషన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు జూలపల్లి పద్మశాలి సంఘం మద్దతు

జూలపల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ కు శనివారం జూలపల్లి పద్మశాలి సంఘం పూర్తి మద్దతు ప్రకటించి తమ కులవృత్తి చేనేత సహకార సంఘాలు,పవర్ లూమ్ సంఘాలు స్వచ్ఛందంగా పనులు నిలిపివేసి అనంతరం రోడ్డు మీదకు వచ్చి తమ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,చేనేత,పవర్ లూమ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీ సి బంద్‌కు న్యాయవాదుల మద్దతు



**గోదావరిఖని ,ప్రభాతవార్త:**బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపు కు ఖని బార్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది.ఈ మేరకు బార్ అసోసియేషన్ శనివారం న్యాయ వాదులు మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ ఎదుట బీసీలకు మద్దతుగా సంఘీభావం తెలిపారు.ఇక్కడ బార్ అసోసియేషన్ నాయకులు తౌటం సతీష్, సంజయ్ కుమార్,ఎండి ఉమర్,పంగ శంకర్ ,రాగం శ్రీధర్,న్యాయవాదులు. ఆరే మధు,గోసిక ప్రకాష్,అసంపల్లి రవీందర్,గుర్రాల రాజేందర్ ,గజ్జెల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## మంథని లో బీసీ బంద్ విజయవంతం

మంథని ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం అన్ని పార్టీల నాయకులు విజయవంతం చేశారు. ఉదయం నుండి దుకాణాలు వ్యాపార సంస్థలు మూసివేసారు. బసులు డిపోకే పరిమితమయ్యాయి. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరికి వారే బంద్‌లో పాల్గొని కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. బంధు సందర్భంగా బస్టాండ్ నిర్మానుషంగా మారింది.దుకాణాలు మూసి వేయగా రహదారులు వెల వెల పోయాయి. పోలీసులు ముందు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సింగరేణి ఆర్జీ 2లో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిఎం బి.వెంకటయ్య అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులతో సమస్యలపై స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై గుర్తింపు సంఘం ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, అధికార ప్రతినిధి, డిజిఎం పర్సనల్ అరవింద్ రావు, డిజిఎం మురళీకృష్ణ, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, వకీలుపల్లి గ్రూప్ ఏజంట్ నెహ్రూతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అండర్ 14, 17 బాలబాలికలకు ఎంపిక పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం అప్పన్నపేటలోని జడ్పిహెచ్ఎస్‌లో శనివారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో భాగంగా అండర్ 14, 17 ఇయర్స్ బాల బాలికలకు శనివారం ఎంపిక పోటీలు నిర్వహించారు. ముందుగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్బాల్ కోర్టుని జిల్లా విద్యాది కారి మాధవి, జిల్లా క్రీడా అధికారి సురేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌లు ప్రారంభించారు. అదేవిధంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్‌ను అభినందిస్తూ జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్న పాఠశాల కాబట్టి ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ క్రీడాకారులను తయారు చేయాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురు షోత్తం, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు దాసరి ప్రసాద్, మండల కన్వీ నర్ శైలజ,శ్రీధర్, కుమార్, పుష్పలత, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ ప్రశాంతం

రామగిరి ప్రభాతవార్త :

మండలంలోని సెంటినరీ కాలనీ, నాగేపల్లి, బేగంపేట, పన్నూరు, కల్వచర్ల తదితర గ్రామాల్లో బీసీ బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం కాంగ్రెస్,బిజెపి,బిఆరెస్ పార్టీల నాయకులు వేర్వేరుగా బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఉదయం నుండి దుకాణాలు,వ్యాపార సంస్థలు,బ్రాందీ షాపులు, చిరు వ్యాపారులు సైతం స్వచ్ఛందంగా బంద్ కు సహకరించారు. మండలంలోని రామయ్య పల్లె నుండి కల్వచర్ల వరకు ప్రధాన రహదారి వెంబడి దుకాణాలు అన్ని మూసేయడంతో నిర్మానుషం ఏర్పడింది. రామగిరి పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



## ఏర్పాట్లను పరిశీలించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నేడు నిర్వహించనున్న దసరా, దీపావళి ఉత్సవాల వేడుకల ఏర్పాట్లను జిఎం డి.లలిత్ కుమార్, వివిధ విభాగాల అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ దసరా, దీపావళి ఉత్సవాలకు స్టేడియంలో భారీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రాంమోహన్ రావు, డిజిఎం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పర్సనల్ అధికారులు వేణు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

## బీసీ జే.ఏ.సి ఇచ్చిన బందు విజయవంతం

**ఓదెల, ప్రభాతవార్త:**బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుల పిలుపు మేరకు ,జిల్లా పార్టీ ఆదేశాలతో ఓదెల మండలంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఓదెల గ్రామం లో దుకాణ దారులు వార్తకావ్యాపారాలు బీసీ లకు చట్ట సభల్లో 42!! రిజర్వేషన్ కల్పిచాలను కోరుతూ బంధు పాటించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అని బీసీ లకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా వాగ్దానలు అమలు చేయాలని గ్రామ వ్యాపారాలు దుకాణా దారులు ప్రజలు బందులో పాల్గొని విజయవంతం చేశారని వారన్నారు.మండల బీజేపీ ఉప అధ్యక్షులు రాంనేని రాజేంద్ర ప్రసాద్ కార్యదర్శి మెరుగు సారంగం బీజేపీ నాయకుడు తీర్థల కుమార్ బీజేవైఎం నాయకుడు దాత రాకేష్ పటేల్ బూత్ అధ్యక్షులు వంగరి చందు రాంనేని శివ శ్రీకాంత్ సాయి శతల్ల కుమార్ బేరం కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## బిసి కుల సంఘాల నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారుబీసీ ఐకాస బంద్ లో భాగంగా....గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు మండలం లో వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్ చేశారుబిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఒకరోజు ముందు నుండి వ్యాపార వర్గాలకు బిసి బందు గురించి తెలియజేశారు. శనివారం రోజు న ఉదయం 10 గంటలకు మండలంలోని బీసీ కుల సంఘాల సభ్యులు,మహిళలు,యువకులు సుమారు 600 మంది మండల కేంద్రానికి తరలివచ్చారు. గ్రామపంచాయతీ వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా తరలివెల్లి రాజ్యాంగ నిర్మాత డా"బాబా సాహెబ్ అంబేద్కర్,మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్, చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహాలకు కుల సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం మేమెంతో




మాకంత రిజర్వేషన్లు అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి సాధించుకుంటామని తెలిపారు. గొల్లపల్లి మీదుగా వెళుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బీసీలకు సంఘీభావం ప్రకటించారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన వారికి భోజన వసతి కల్పించారు. బీసీ బంద్ కు కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి,పార్టీలు,ఎస్ సి,ఎస్ టి, వైశ్య సన్ఘ నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని కుల సంఘాల బాధ్యులు, సభ్యులు, బీసీ నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలోని గోదావరి తీరంలో నవంబర్ 9న నిర్వహించనున్న గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ దామెర రామ్ సుధాకర్ రావ్ కోరారు. గోదావరి మహా హారతి కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా శనివారం గోదావరి తీరాన్ని పరిశీలించారు. గోదావరి తీరాన ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి గోదావరి హారతి కమిటీ సభ్యులతో చర్చించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, అందుకు సరిపడా ఏర్పాట్లను చేపట్టాలని సభ్యులకు సూచించారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా భావించాలి

-మండల విద్యాధికారిని సీతాలక్ష్మి



**ధర్మపురి, ప్రభాతవార్త:**పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని మండల విద్యాధికారిని సీతాలక్ష్మి ్మ అన్నారు. ధర్మపురి మండలం, కమలాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ అందరం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 22న జాబ్ మేళా నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు బ్రహ్మోత్సవ ఇండస్ట్రీస్ సంస్థ గర్రెపల్లి, భూపతిపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లిలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 22న బుధవారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి ఉన్నవారు 22న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652853295, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఉపాధి హామీ పథకం15వ విడత సామాజిక ప్రజా వేదికను మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుండి మార్చి 2025 వరకు ఏడు కోట్ల రెండు లక్షల తో జరిగిన వివిధ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు.సభ్యులు తనిఖీ నివేదికలను అధికారులకు చదివివినిపించారు. రికార్డులు సరిగా మెయింటెన్ చేయక పోవడంతో పంచాయతీ కార్యదర్శులు, టీఏలు,ఎఫ్ ఏ,సి వో ల వద్ద నుండి 62,000 రూపాయల రికవరికి ఆదేశించినట్టు డి ఆర్ డి ఓ రఘు వరన్ తెలిపారు.కూలీల వేతనాలు 6 కోట్ల 83 లక్షలు మెటీరియల్ 19 లక్షలు పనులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సామాజిక తనిఖీ లోడిఆర్డిఓ రఘువరన్, అదనపు డి ఆర్ డి ఓ,మదన్ మోహన్ మల్లిఖార్జున్,క్రిష్ణ రెడ్డి అంబుడ్స్ మెన్, ఎంపీడీవో రాం రెడ్డి, అసిస్టెంట్ డివివో దేవేందర్ రెడ్డి, పి ఆర్ ఏ ఈకల్యాణ్ రెడ్డి,ఎస్ఆర్పి శ్రీ దేవేందర్, ఏపివో మర్రి వేణు,సాంకేతిక సహాయకులు,కంప్యూటర్ ఆపరేటర్లు,డిఆర్పిలు పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, మేట్లు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పశువైద్యాధికారికి ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ బి ప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ధరూర్ క్యాంప్ గృహములో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించి పశు వైద్య పశు సంవర్తక శాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ టీఎన్జీ వి ఏ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కోశాధికారి వెంకటరమణ జనరల్ సెక్రెటరీ గణేష్ అసోసియేట్ అధ్యక్షులు రాజేష్ సెంట్రల్ అసోసియేషన్ ఆఫీస్ సెక్రటరీ రాజ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిగేటి రవీందర్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్ నరేష్ జూనియర్ వెటర్నల్ ఆఫీసర్స్ గంగ చారి గంగాధర్ సీనియర్ అసిస్టెంట్ శైలజ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## బీసీ బంద్ విజయవంతం

పెగడపల్లి, ప్రభాతవార్త:



బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బీసీ బంద్ పెగడపల్లి మండలంలో బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణం అన్నారు. దీనికి నిరసన గా బందును విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,,జాతీయ బిసి సంఘం పెగడపల్లి అధ్యక్షులు రాజ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ నాయకులు కడారి తిరుపతి పూసల తిరుపతి, సిపిఐ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్, శనిగార ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు చెట్ల కిషన్, చాట్ల విజయ భాస్కర్, తౌటు గంగాధర్, సింగసాని స్వామి , కుంచె రాజేందర్ నీరటి రాజేందర్ ,బత్తిని శేఖర్, మైపాల్ గౌడ్, దీకొండ మహేందర్, తిరుపతి, లైసెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పశువులకు రైతులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ సూచించారు. గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని పశు వైద్య మరియు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చ మెయింటైనింగ్ మరియు వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైనింగ్ లను పరిశీలించారు.రైతులతో ముచ్చటించారు. ప్రతిరోజు గ్రామాలకు వచ్చి టీకాలు వేసే పశు వైద్య సిబ్బందికి రైతులు సహకరించి పశువులకు తప్పని సరిగా టీకాలు వేయించాలని సూచించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ 200 పశువుల (ఆవులు గేదెలు )కు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది , విఎల్ఓ రవీందర్, ఉమేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బంద్ ప్రశాంతం

ధర్మపురి,ప్రభాతవార్త:

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో బీసీ ఐ కా సా చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఇచ్చిన రాష్ట బంద్ పిలుపుమేరకు ధర్మపురిలో శనివారం బంద్ ప్రశాంతంగా ముగిసింది. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, బీసీ సంఘాల నాయకులు ఉదయం వేళలో ద్విచక్ర వాహనాలపై పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. స్థానికంగా కిరాణా షాపులు, పెట్రోల్ బంక్ లు,హోటల్స్,బట్టల దుకాణాలు,వివిధ వర్తక వ్యాపార సంస్థల నిర్వాహకులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలైతే అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల అమలు విషయంలో సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.



# బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

◆కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వం వెంటనే42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ మరియు దివ్యాంగుల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రివర్యులు టి జీవన్ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బందులో పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూబీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తాసిల్ చౌరస్తా వద్ద తెలంగాణ బంధుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా కొనసాగింది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.బీజేపీ నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికి బహిర్గతమైందన్నారు. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున అఖిలపక్ష ప్రతినిధులు రాష్ట్రపతి, ప్రధానమంత్రిని కలవాలని పదేపదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినా, కేంద్ర ప్రభుత్వం సమయం ఇవ్వడం లేదన్నారు. ఇది కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రజల హక్కుల కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,వివిధ కుల సంఘాలు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపనులతో నగరం కొత్త రూపు

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



అభివృద్దిపనులతో నగరం కొత్త రూపు సంతరించుకుంటున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం నగరంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు . జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధుల రూ 197 . 5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధిలో వెనుక పడి పోయిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చు ట్టామని అన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ఆల్యయం శిధిలావస్థకు చేరుకున్న నేపధ్యంలో గతంలో ఉన్న విధంగా పునర్నిర్మించి తీరతానని అన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి తాను చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సుమారు పది కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధి కి మంజూరు చేసినప్పటికీ పురావస్తు శాఖ ద్వారా పనులు జరగవల్సిఉన్నందున కొంత జాప్యం జరుగుతున్నదని అన్నారు. ఆలయాన్ని చేరుకోవడానికి ఉన్న మూడు మార్గాలను వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు. గుళ్ళ జనగామ గా పేరున్న గ్రామానికి మునుపటి ఖ్యాతి తీసుకువస్తానని అన్నారు. ఆ తరువాత ఇందిరా నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధుల రూ 193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడగా పేరున్న ఇందిరా నగర్ లో తాము చేపట్టిన అభివృద్ధి పనులతో సకల వసతులు సమకూరి అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రణాళికా బద్దంగా అభివృద్ధి కొనసాగుతున్నదని అన్నారు. అనంతరం మాతంగి కాలనీలో నిర్వహించిన కార్యకతరమంలో భవానీ నగర్ , విజయ్ నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధుల రూ 181.75 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దీపం కింద చీకటిగా ఉన్న మాతంగి కాలనీ , ఖాజీపల్లి ప్రాంతాలకు కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు , డివైడర్ , సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి అరికట్టగలిగామని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులను ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు వేగంగా , నాణ్యత తో పూర్తి చేయ డం జరుగుతుందని అన్నారు. ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహ కరించి ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న రీతి లోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర , ఇ ఇ లు రామన్ , శివానంద్ , తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ధాతు శ్రీనివాస్ , ముస్తాఫా , బాల రాజ్ కుమార్ , పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో 22 నుండి కార్తీక మాసం ప్రారంభం

**5 న కార్తీక పౌర్ణమి**

**వేములవాడ ప్రభాతవార్త:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం లో 22 నుండి కార్తీక మాసం వేడుకలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల పాటు జరగనున్న వేడుకలకు ఆలయం ముస్తాబవుతోంది. కార్తీక మాసం నవంబర్ 20 వరకు నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఆలయంలో శ్రీ స్వామివారికి, అనుబంధ పరివార దేవతలకు అర్చనలు, ప్రత్యేక అభిషేకములు, లింగార్చన నిర్వహిస్తారు. ఏకాదశి, పౌర్ణమి రోజులలో శ్రీ సత్యనారాయణ స్వామి మొదటి, రెండు పర్యాయాల వ్రతములు జరుపుతారు. 2వ తేదీ ఆదివారం కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా ఆలయంలో శ్రీ కృష్ణ తులసి కళ్యాణం నిర్వహిస్తారు. 4వ తేదీ మంగళవారం రోజున కార్తీక శుద్ధ చతుర్దశి సందర్భంగా శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి పంచోపనిషత్తుల ద్వారా మహాభిషేకం, ఉదయం 10 గంటల నుండి ప్రధాన పరివార శివాలయంలో స్వామివారికి అన్న పూజ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మహాపూజ అనంతరం పొన్నవెట్టు సేవ జరుపుతారు. 5వ తేదీ బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం ముందు 7 గంటల 30 నిమిషాలకు జ్వాలాతోరణం కార్యక్రమాన్ని జరుపుతారు. రాత్రి ఆలయంలో నిషిపూజ అనంతరం శ్రీ స్వామి వారికి మహాపూజ గావిస్తారు. కార్తీక మాసం ప్రారంభం నుండి ముగిసేవరకు ఆలయంలోని శ్రీ స్వామివారి కల్యాణ మండపంలో ప్రతిరోజు కార్తీక పురాణ ప్రవచనాలు నిర్వహిస్తారు.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఇందులో భాగంగా మండలంలోని డబ్బా, వర్ష కొండ, ఇబ్రహీంపట్నం, గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న అంగన్వాడి స్కూల్ భవనాలను, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ సత్య ప్రసాద్ పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పనులను వేగవంతంగా పూర్తి చేసి సకాలంలో బిల్లులు పొందాలని సూచించారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరై ప్రారంభించని లబ్ధిదారులకు మూడు దఫాలుగా నోటీసులు అందించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ మొక్కజొన్న ధర గురించి నిర్వాహకులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న తేమశాతం 14 కు మించకుండా చూసుకోవాలని రైతులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్, హౌసింగ్ పిడి ప్రసాద్, తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో మహమ్మద్ సలీం, మండల వ్యవసాయ అధికారి ఆకు రాజు కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## వేములవాడలో బిసి బంద్ విజయవంతం

**- బంద్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల జెఎసి ఇచ్చిన బంద్ వేములవాడలో శనివారం విజయవంతం అయ్యింది. బిసి సంఘాల బంద్ పిలుపునకు మద్దతుగా వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. వేములవాడలో కొనసాగినన బంద్‌ను బైక్‌తో వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలున్నారని, బిసి రిజర్వేషన్ల విషయంలో ప్రధాని మోడీ వద్ద ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో సై అంటున్నారని, ఢిల్లీలో నై అంటున్నారని బిజెపి నాయకులను విమర్శించారు. బిసి బిడ్డల నోటికాడి బుక్క తీసివేయద్దన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బిసి సంఘాల వారికి బిఆర్ఎస్ నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేకపోయారని అన్నారు. బిజెపికి బిఆర్ఎస్ వ్యతిరేకంగా మాట్లాడలేకపోతుందని అన్నారు. బిసిలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

## జగిత్యాల డిసిసి అధ్యక్ష నియామకానికి ప్రజాభిప్రాయ సేకరణ

**జగిత్యాలబ్యూరో ప్రభాతవార్త:**జగిత్యాల డిసిసి అధ్యక్ష నియామకానికి శనివారం జగిత్యాల జిల్లాలో ప్రజాభిప్రాయం సేకరించారుకాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాకు ఏఐసీసీ పరిశీలకులుగా డాక్టర్ కె జయ కుమార్ టిపిసిసి అబ్జర్వర్గా కేతువురి వెంకటేష్ టీపీసీసీ కోఆర్డినేటర్ గా బాసితు నియమించారు. కాగా వీరు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని నియామకానికి శుక్రవారం గొల్లపల్లి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో సమావేశం ఏర్పాటు చేసి జగిత్యాల డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో డిసిసి అధ్యక్ష పదవి కోసం 36 దరఖాస్తులు వచ్చినాయి. దరఖాస్తుల పరిశీలించిన అనంతరం ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ కె జయశంకర్ ఆధ్వర్యంలో శనివారం డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి జిల్లాలోని జగిత్యాల కోరుట్ల మెట్పల్లి తదితర ప్రాంతాలలో సామాన్య ప్రజలను దుకాణదారులను హోటల్లో ఆటో లో ప్రయాణిస్తున్న ప్రయాణికులను,మార్కెట్లో సామాన్య వ్యక్తులను కలుసుకొని ప్రజాభిప్రాయాన్ని సేకరించారు.